18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 15 నవంబర్ 2024 | పేజీలు 12

### శృంగేరి శారద పీఠం ఉత్తరాధికారిని
## మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ చైర్మన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** శృంగేరి శారదపీఠం ఉత్తరాధికారి విదుశేఖర భారతి తీర్థ స్వామీజీని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలలోని శృంగేరి శారద పీఠానికి చైర్మన్ దంపతులు గురువారం విచ్చేశారు. చైర్మన్ దంపతులకు స్వామీజీ ఆశీర్వచనం అందించారు. అనంతరం సనాతన ధర్మవ్యాప్తి విస్తృతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చైర్మన్ స్వామీజీతో చర్చించారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ దిశగా
## పరిశ్రమలు అభివృద్ధి చెందాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తడ శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** స్పీడ్ అఫ్ డూయింగ్ దిశగా పరిశ్రమలు అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం శ్రీసిటీలోనే ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసే జపాన్‌కు చెందిన ప్రముఖ నిడెక్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ నిడెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గురువారం శ్రీసిటీలో తన కొత్త పరిశ్రమను ప్రారంభించింది. భారతదేశ ఎయిర్ కండీషనర్ (ఏసీ) తయారీ రంగంలో ఇదో ప్రధాన మైలురాయి కాగా, ప్రారంభోత్సవ కార్యక్రమానికి చెన్నైలోని జపాన్ కాన్సులేట్ జనరల్ టకాహషి మునియోతో, నిడెక్ చైర్మన్ హిరోషి కోబె, నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా పరిశ్రమలు అభివృద్ధి చెందాలన్నారు. శ్రీసిటీ బిజినెస్ సెక్టార్లో, పరిశ్రమల స్థాపనలో దేశంలోనే ఐదవ స్థానంలో ఉందని, ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను మొదలు పెట్టడానికి శ్రీసిటీ అనుగుణంగా ఉందని చాలామంది శ్రీసిటీ వైపు వ్యాపారాలు మొదలు పెట్టడానికి అడుగులు వేస్తున్నారని, శ్రీసిటీలో పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారని, శ్రీసిటీ ఎండి వారికి అనుకూలంగా పరిశ్రమలు స్థాపించుకోవడానికి వ్యాపారవేత్తలకు సకల సౌకర్యాలు కల్పిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ హబ్ నిర్మించడానికి ముఖ్యమంత్రి ప్రణాళిక సిద్ధం చేశారని, అందుకు వ్యాపారవేత్తలు సహకరించి ముందుకు రావాలని తెలిపారు. కెయిజీ ఒషిమా మాట్లాడుతూ శ్రీసిటీలో ఏర్పాటైన నిడెక్ ప్లాంట్‌లో ప్రధానంగా ఎయిర్ కండీషనర్ మోటార్లను తయారు మిగతా 2లో

## ఇసుక అక్రమ రవాణాపై విచారణ




**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం మెట్టు సమీపంలోని స్వర్ణముఖి నుండి ఇసుక అక్రమ రవాణాపై నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన వరుస కథనాలపై అధికారులు స్పందించారు. చిట్టమూరులో పేట్రేగిపోతున్న ఇసుక దొంగలు, స్వర్ణముఖిని చెరపెట్టి–ఇసుకను కొల్లగొట్టి పేరుతో వరుస కథనాలను ప్రచురించింది. దీనిపై స్పందించిన జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండల అధికారులు రెండు రోజులుగా మెట్టు గ్రామంలో విచారణ చేపట్టి ఇసుక అక్రమ రవాణాలో సూత్రధారులు, పాత్రధారులైన నలుగురిని గుర్తించి గురువారం విచారణ చేపట్టారు. నేటి దినపత్రిక సూర్య కథనాలకు తహసిల్దార్ ఐవి ప్రసాద్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ చిన్న బాలరామయ్యను ఆదేశించినట్లు తెలిపారు. ఆ మేరకు రెవెన్యూ అధికారులు అందించిన సమాచారం మేరకు ఎస్ఐ చిన్న బాలరామయ్య కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని మేజర్‌న్యూస్‌కు తెలిపారు.

## అక్రమ రవాణా నియత్రణకు పకడ్బందీ చర్యలు

**ఇసుక, గ్రావెల్, రెడ్ శాండిల్ మత్తు పదార్థాల అక్రమ రవాణా చేసే వారిపై కొరడా**

**తడ చెక్ పోస్టులను ఆకస్మికంగా సందర్శించి సిబ్బందికి కార్యాచరణ దిశా నిర్దేశం చేసిన ఎస్పీ**

**తడ, మేజర్‌న్యూస్:** తడ బివిపాలెం అంతర్రాష్ట్ర చెక్ పోస్టును జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆకస్మికంగా సందర్శించి, సీసీ కెమెరాల పనితీరును, ప్రస్తుతం సిబ్బందికి అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఇంకా అవసరమైన వాటిని సమకూర్చాలని స్థానిక పోలీస్ అధికారులకు సూచించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో ముచ్చటించి, తనిఖీల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఎవరైనా తప్పించుకుంటే పోలీస్ స్టేషన్ వారిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా నుండి ఇసుక, గ్రావెల్, ఎర్ర చందనం వంటివి అక్రమ రవాణా జరగకుండా అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత మనదే అన్నారు. అలాగే గంజాయి వంటి మత్తుపదార్థాలు తిరుపతి జిల్లా గుండా రవాణా కాకుండా కట్టడి చేయాలని పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. జవాబుదారీతనం, బాధ్యత తీసుకోవాలి ఏవైనా అక్రమాలు ఉంటే వేంటనే ఉన్నత అధికారులకు తెలపాలని, నిత్యం వాహన తనిఖీలు నిర్వహించాలి. అనుమానాస్పద వాహనలు తనిఖీలు నిర్వహిస్తున్నపుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పక్క రాష్ట్రం, జిల్లాల నుండి మన జిల్లాలోకి అక్రమంగా ఏమీ రాకూడదని, మన జిల్లా నుండి పక్క రాష్ట్రానికి, జిల్లాలకు ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం వారు అమలు చేస్తున్న ప్రణాళికను తెలుసుకొని, ఇంకా మెరుగైన తనిఖీల కోసం పాటించవలసిన సూచనలు, సలహాలను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డిఎస్పీ – పైడేశ్వరరావు, ఎస్బి సిఐ విక్రం, శ్రీసిటీ సిఐ శ్రీనివాసులు, సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, తడ ఎస్సై కె.కొండప్ప నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వాహనాలు మార్పు దేనికోసం..?
## నిధి నిక్షేపాలు కోసమా..?

**అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు, భక్తులు**

5 లో



## పద్మావతి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

**ఆత్మహత్య ఘటనపై విద్యార్థి సంఘాల నిరసన**

**ఘటనకు బాధ్యత వహించి ప్రిన్సిపల్ రాజీనామా చేయాలని డిమాండ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అనిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. గుర్రంకొండకు చెందిన క్రిష్ణమూర్తి, విమలవతి దంపతుల కుమార్తె అనిత (19) డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అయితే ఉన్నపలంగా విద్యార్థిని హాస్టల్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విద్యార్థి ఆత్మహత్య సంఘటన సమాచారం తెలుసుకుని ఎస్వీయూ క్యాంపస్ పోలీస్‌స్టేషన్ సిఐ ఉమాలెహార్ తన సిబ్బందితో హాస్టల్ వద్దకు చేరుకున్నారు. హాస్టల్లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పరిశీలించి సహ విద్యార్థులను అడిగి వివరాలు సేకరించారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**వ్యక్తిగత కారణాలతో విద్యార్థిని ఆత్మహత్య...** విద్యార్థిని అనిత విద్యలోను క్రీడలలో బాగా రాణించేదని, అయితే అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకుని మిగతా 2లో



## నేటి బాలలే భావి భారత నిర్మాతలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** నేటి బాలలే బావి భారత నిర్మాతలని పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పుర స్కరించుకుని బాలల దినోత్సనాన్ని నాగిరెడ్డి పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారతావని నిర్మాతలని వారి మేధస్సును ఎదగనివ్వాలని, సృజనాత్మక కోణంలో విద్యార్థులు ఆలోచించి భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటాలన్నారు. విద్యార్థులందరూ మహాత్ముల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, అంజప్ప, మాధవన్, రాజేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి అర్చన సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం అర్చన సేవలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి ఘన సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. గురువారం ఎన్జీవోస్ కాలనీ బిజెపి సీనియర్ నాయకులు శాంతా రెడ్డి ఆహ్వానించారు. బిజెపి జిల్లా సాంస్క విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి బిజెపి నాయకు లతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో అలిపిరి మండల అధ్యక్షుడు జనార్ధన రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మల్లారపు రవి ప్రసాద్, విశ్వనాథ్, శివప్రసాద్, మోహన్ రెడ్డి, కేశవుల రెడ్డి, దాము పాల్గొన్నారు.



## లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టర్

**నారాయణవనం/ తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నారాయణవనం మండలంలోని పాలమంగళం బీసి కాలనిలో నూతనంగా ఉపాధి హామీ పథకం గ్రాంట్ ద్వారా పూర్తయిన సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించి, మిగిలిన రోడ్ల నిర్మాణాలను వేగ వంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం సాయంత్రం మండలంలోని పాలవ ంగళం బీసీ కాలనీలోనే నూతనంగా నిర్మిస్తున్నటు వంటి సిసి రోడ్లను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం గ్రాంట్ ద్వారా కొన్ని రోడ్డు నిర్మాణం పూర్తయినాయని, మిగిలినవి త్వరితగతన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే నారాయణ మండలంలోని సింగిరికోన లక్ష్మి నరసింహ స్వామి వారి రోడ్డు నిర్మాణ పరిశీలనలో భాగంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికి స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం కలెక్టర్‌కు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## నేటి బాలలే రేపటి పౌరులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు విద్యార్థుల పై ఆధారపడి ఉందని బృందావనం ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శైలజ కుమారి తెలిపారు. గురువారం నగరం లోని స్థానిక సంతపేట నందు గల బృందావనం ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చిల్డ్రన్స్ డేను కరస్పాండెంట్ శైలజ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్పీడ్ ఆఫ్ డూయింగ్ దిశగా పరిశ్రమలు అభివృద్ధి చెందాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయడం జరుగుతుందని, 2025 జనవరిలో పూర్తిస్థాయి లో ఉత్పత్తులు ప్రారంభిస్తామన్నారు. శ్రీసిటీ వ్యాపార కేంద్రంగా శ్రీసిటీ మరియు దక్షణ భారతదేశం అంతటా ఖాతాదారులకు ఎయిర్ కండిషనింగ్ మోటార్లను ఈ ప్లాంట్ సరఫరా చేస్తుందని పేర్కొన్నారు. డిసెంబర్ 2023లో నీమ్రానా ప్లాంట్ రెండవ దశను ప్రారంభించిన తమ సంస్థ, వ్యాపార వృద్ధి, ఖాతాదారుల సేవల దృష్ట్యా ఏడాది వ్యవధిలో ఇక్కడ మరో ప్లాంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. తమ కొత్త ప్లాంట్ కోసం శ్రీసిటీని ఎంచుకున్నందుకు నిడెక్ ఇండియాను టకాహషి మునియోతో అభినందించారు. భారతదేశపు ప్రధాన వ్యాపార కేంద్రాలలో ఒకటిగా, ముఖ్యంగా జపాన్ పెట్టుబడులకు అనువైన సురక్షిత ప్రాంతంగా ఆయన శ్రీసిటీని ప్రశంసించారు. నిడెక్






చైర్మన్ హిరోషి కోబె మాట్లాడుతూ, గృహ ఉపకరణాలు మరియు ఆటోమొబైల్స్ కోసం మోటార్ల తయారీతో వ్యాపారం ప్రారంభించి, ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొని క్రమంగా వ్యాపారాన్ని విస్తరించామని తెలిపారు. శ్రీసిటీ పరిశ్రమ ద్వారా ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. 2014లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమను జపాన్ లో కలసి, రాష్ట్రానికి రావాలని ఆహ్వానించారని ఆయన గుర్తు చేశారు. అది ఇన్నాళ్లకు ఫలించి ప్లాంట్ ఏర్పాటుకు దారి తీసిందన్నారు. భారతదేశంలో నిడెక్ విస్తరణ భవిష్యత్ ప్రణాళికల గురించి ఆయన వివరించారు. నిడెక్ బృందానికి అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, దేశంలోని అగ్రవ్యాపార గమ్యస్థానాలలో ఒకటిగా ఎదిగిన శ్రీసిటీలో అనేక ప్రముఖ సంస్థలు, ఇతర అనుబంధ పరిశ్రమల స్థాపనతో మంచి వ్యాపార అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రత్యేకించి ఎయిర్ కండీషనర్ల తయారీకి కేంద్రంగా శ్రీసిటీ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, ఏపీ ప్రభుత్వ నూతన స్నేహపూర్వక పారిశ్రామిక విధానం పెట్టుబడిదారులకు విశేష ప్రయోజనాలను చేకూరిస్తాయ న్నారు. డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ నిడెక్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎయిర్ కండీషనర్ల తయారీ రంగంలోనిప్రధాన పరిశ్రమలతో సహా 30 దేశాలకు చెందిన 220కి పైగా ప్రముఖ సంస్థలకు నిలయంగా శ్రీసిటీ మారిందని ఆయన పేర్కొన్నారు. ఏసీల తయారీలో దేశంలో అగ్రగామి కేంద్రంగా శ్రీసిటీని మార్చాలన్న తమ ఆలోచనకు ఊతమిస్తూ నిడెక్ పరిశ్రమ రాక ఈ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు. అగ్రశ్రేణి సంస్థలు మరియు అనుబంధ పరిశ్రమలతో త్వరలో దేశంలోని ఉత్పత్తిలో సగానికి పైగా శ్రీసిటీలో తయారవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీసిటీ డొమెస్టిక్ టారిఫ్ జోన్ పరిధిలో 5,250 చదరపు మీటర్ల విస్తీర్ణంలో సుమారు రూ. 50 కోట్లు పెట్టుబడితో నిడెక్ ప్లాంట్ ఏర్పాటైంది. 6 మిలియన్ మోటార్‌ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ లో ప్రారంభంలో 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. డైకిన్, వోల్టాస్, అంబర్, హావెల్స్‌తో సహా ప్రధాన ఏసీ పరిశ్రమలకు కంపెనీ సేవలందిస్తాయి. ఎలక్ట్రిక్ మోటార్లలో గ్లోబల్ లీడర్‌గా వున్న నిడెక్ కార్పొరేషన్ 26 దేశాలలో 222 ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 1,45,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. నిడెక్ ఇండియా శ్రీసిటీతో పాటు నీమ్రానాలో రెండు ప్లాంట్‌లను కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు డైకిన్, అంబర్, వోల్టాస్, హావెల్స్‌కు చెందిన సీనియర్ అధికారులు తమ అభిప్రాయాలను పాల్గొన్నారు.

# పద్మావతి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

చనిపోవడం బాధాకరం. సంఘటన తెలిసిన వెంటనే విద్యార్థుల హాస్టల్ వద్దకు వెళ్లి సహసర విద్యార్థులను విద్యార్థిని ఆత్మహత్య గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని వ్యక్తిగత కారణాల వలన ఆత్మహత్య చేసుకుని మరణించిందని, తెలియజేయడానికి చింతిస్తున్నాము. ఆ విద్యార్థిని కొంత గ్రామానికి చెందిన శివాతో గత కొంతకాలంగా ప్రేమ కొనసాగిందని,తన ప్రియుడు ఉన్న పలంగా మృతి చెందడం మనస్థాపానికి గురై విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసిందని ప్రిన్సిపాల్ నారాయణమ్మ తెలిపింది. కళాశాల వార్డెన్, డిప్యూటీ వార్డెన్లు, మాట్రిన్‌లు నిరంతరం విద్యార్థినుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. భోజన విరామ సమయంలో ఈ ఘటన జరగడం శోచనీయం. విద్యార్థిని ఆత్మకు శాంతి కలగాలని కళాశాల బృందం సంతాపం ప్రకటించింది.

### విద్యార్థిని ఆత్మహత్యపై విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన

శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య సంఘటన తెలుసుకున్న విద్యార్థి సంఘాల నేతలు కళాశాల వద్దకు చేరుకున్నారు. ఇదేనా హాస్టల్లో విద్యార్థి చనిపోయిన సంఘటనపై ఆరా తీసేందుకు ప్రయత్నించడంతో కళాశాల సిబ్బంది అడ్డుకున్నారు. విద్యార్థి సంఘ నేతలు కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల గేటు ముందు ఆందోళ నకు దిగారు. హాస్టల్లో విద్యార్థిని ఆత్మహత్య కారణం, కళాశాల యాజమాన్య నిర్లక్ష్యమేనని విద్యార్థి సంఘాల నేతలు మండిపడ్డారు. విద్యార్థిని ఆత్మహత్య



పట్ల సమగ్ర విచారణ చేసి ఆత్మహత్యకు గల కారణాలను చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు బాధ్యత వహిస్తూ ప్రిన్సిపాల్, వార్డెన్ టచ్‌ను విధుల నుంచి తొలగించాలని టిటిడి ఈఓకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థిని కోల్పోయిన కుటుంబానికి తగు న్యాయం చేయాలని కోరారు.

**బిడ్డ మరణంతో కన్నీటి పర్వంతమైన తల్లి...** బాగా చదువుకుని ఉన్నత కొలువులలో స్థిరపడి కుటుంబానికి ఆధరువుగా నిలుస్తారని కలలు కన్నా తమకు బిడ్డ మరణం కడుపుకోత మిగిల్చిందని విద్యార్థిని తల్లి విమలవతి కన్నీటి పర్వంతమయ్యారు. కళాశాలలో తన బిడ్డ మరణ వార్తను తెలుసుకొని బంధువులతో కళాశాల వద్దకు చేరుకున్న విమలాదేవి మృత్యువాతతో విగతజీవిగా మారిన తన బిడ్డ మృత దేహం వద్ద బోరున విలపించారు. తన బిడ్డ సహచర విద్యార్థులను పట్టుకొని చదువుకుంటానని కళాశాలలకు వచ్చిన తన బిడ్డ మృతి చెంది నాకు కడుపుకోత మిగిల్చిందని బోరును విలపించారు. బిడ్డ కోసం తల్లి చేస్తున్న ఆర్తనాధాలను చూసి అక్కడ విద్యార్థులు కన్నీరు మున్నీరయ్యారు..





## ఘనంగా బాలల దినోత్సవం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తులసమ్మ గుడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ అభ్యసనా, శారీరిక నృత్యాలను ఆటలను నిర్వహించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూకి పిల్లలపై ఉన్న ప్రేమకు అభిమానానికి చిహ్నంగా పిల్లల దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. స్వాతంత్ర పోరాటంలో, భారత మొదటి ప్రధానమంత్రిగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేసిన కృషిని త్యాగాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ నైతిక విలువ కలిగిన పౌరులుగా ఎదగాలని అందుకు అవసరమైన అన్ని అంశాలను పాఠశాల స్థాయిని నేర్చుకోవాలని కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. అనంతరం అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పెనుమూరు ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. భారత తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవం పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## యువతరం సేవా సమితికి చేయూత

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో ప్రతి ఏడాది నిర్వహించే హ్యాండ్ టు హ్యాపీనెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణ నిరాశ్రయులు వసతి గృహం యువతరం సేవా సమితి వారికి నిత్యవసరాలు వస్తువులను అందజే యడం జరిగింది. యువతరం సేవా సమితికి గురువారం పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి రూ.50వేలు విలువ గల బియ్యం. గోధుమపిండి, పప్పుధాన్యాలు, సబ్బులు మొదలైన నిత్యావసర వస్తువులను వితరణగా అందించారు. నిరాశ్రయులకు చేయూతగా విద్యార్థులు తమవంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్. ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, మేనేజర్ ఆచారి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నేడు తిరుమలలో కార్తీక మాస పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం రాత్రి కార్తీకమాస పౌర్ణమి గరుడసేవ జరగనుంది. రాత్రి 7నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామి వారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.

## అభివృద్ధి ప్రణాళిక సమగ్ర కార్యాచరణపై శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మండల ప్రజా పరిషత్ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారు చేయుటకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీపీ, జడ్పిటిసి, మండల కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వివో లీడర్లు తప్పక హాజరు కావాలని ఆయన తెలిపారు.

## అట్టహాసంగా బాలల దినోత్సవం

**తడ మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబట్టు సెజ్ నందు వున్న టాటా కెమికల్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాటా ప్రతినిధులు విచ్చేసి బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించి తెలియచేసారు. అంతే కాకుండా క్వాలిటీ ప్రమాణాలపై వీడియో ప్రదర్శన చేసి చూపించారు, వీటిలో తాగే నీరు, తినే ఆహారంతో పాటు జీవన ప్రమాణాల క్వాలిటీ యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించి తెలియచేశారు.

అనంతరం ఆటలపోటీల్లో గెలిచిన విద్యార్థులను ప్రశంసించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో టాటా ప్రతినిధులు నీలాయ్, గోవింద్, మహేష్, నాగేంద్ర, సత్యనారాయణ, సతీష్, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఉద్యోగులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# కెనరా బ్యాంక్‌లో అధికారుల విచారణ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలోని కెనరా బ్యాంక్‌లో లోన్ల వ్యవహారంపై స్పందించిన అధికారులు బుధవారం చింతవరం బ్యాంక్‌లో విచారణ చేపట్టారు. ఒకే కుటుంబాలలో రెండు మూడు లోన్లు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో ఆరా తీశారు. లోన్లుకు సంబంధించిన రికార్డులు పరిశీలించాలని తెలిసినా పరిశీలించలేదు. బ్యాంక్‌లోని సీసీ ఫుటేజీలను కూడా పరిశీలించలేదు. బ్రోకర్లు లేదా మధ్యవర్తి ద్వారా లోన్ కోసం వస్తే త్వరితగతిన లోన్ మంజూరు చేసే అధికారులు కొంతమంది లోన్ల విషయంలో కాలయాపన చేస్తున్నారు. మధ్యవర్తి ద్వారా వచ్చిన వారికి లోన్లు ఇస్తామని చెబుతున్న అధికారులు, మరి ప్రజలు మధ్యవర్తిని వెతుక్కొనే పనిలో పడతారేమో వేచిచూడాలి. ఇంకా కొంతమంది స్పందించే వారున్నా పక్కన పెట్టి వెళ్లారు. లోన్ల విషయంలో సమగ్ర విచారణ చేయాల్సిన అధికారులు సమయం లేదని వెళ్లిపోయారు.



## ప్రజల సమస్యలపై ప్రజా పోరు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** నాయుడుపేట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు ప్రజాపోరు సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డిప్యూటీ తాసిల్దార్ ఎం.రాజేంద్రకి అర్జీ సమర్పించారు. సిపిఎం పార్టీ నాయకులు శివకవి ముకుంద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.మహేష్‌బాబు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం అధికారానికి వచ్చినప్పటి నుండి గత నెల రోజులుగా కూరగాయలు, నిత్య అవసర వస్తువులు, వంట నూనెలు ధరలు ఆకాశాన్నంటాయన్నారు. పండగల సందర్భంగా, రోజువారి సరుకులు కొనుగోలులోను ధరలు ప్రభావం కనిపిస్తుందన్నారు. వెంటనే రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని కోరారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లలపై దళితులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ చార్జీల పేరుతో 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పుట్టయ్య, యువజన సంఘ నాయకులు ముకుంద, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డెప్ప అన్నారు. సచివాలయ ఉద్యోగులతో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలాజీతో కలిసి ఎంపీపీ రెడ్డెప్ప సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా అలసత్వం ఉండరాదని, సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకొని, సమయపాలన పాటించాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అన్ని రకాల సర్వేలను పూర్తిచేయడంలో సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం పరిపాలన అధికారి భాస్కర్, ఇంచార్జ్ హౌసింగ్ ఇంజనీర్ బాలచంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సినీ గాయకుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ గాయకుడు విజయ్ ప్రకాష్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో సతీసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల విజయ్ ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ స్వామి దయతో ప్రతి ఏడాది దర్శించుకోగలుగుతున్నానని అన్నారు. మా వివాహం కూడా తిరుమలలోనే 23 ఏళ్ల క్రితం జరిగిందని చెప్పారు. తమిళ్ లో మేయలగల్, హిందీలో మరో సినిమాలో తన గాత్రాన్ని వినిపిస్తున్నట్లు తెలిపారు.

## నేడు వేణుగోపాల స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక దీపం నిర్వహించినట్లు అధికారి సురేష్ బాబు తెలిపారు. సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల మధ్యలో ఆలయం వద్ద కార్తీకదీపం, సాయంత్రం 6.30 నుంచి 8.30 తిరువీధి ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎస్.బత్తయ్య నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రిగా జవహర్లాల్ నెహ్రూ నవ భారత ప్రభుత్వ విధానాలను రాజకీయ సంస్కృతిని శక్తివంతమైన విదేశాంగ విధానాన్ని రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించారు. జవహర్ లాల్ నెహ్రూ తన పుట్టినరోజుని ప్రజానీకానికి కాకుండా రేపటి పౌరులు కోసం అంకితమిస్తూ తన పుట్టినరోజుని బాలలు దినోత్సవంగా ప్రకటించారు. వ్యవసాయపరంగా, పారిశ్రామిక అభివృద్ధిని అయితే నేమి పంచవర్ష ప్రణాళికలతో దేశ అభివృద్ధికై ఎంతో దోహదపడి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. గోపి. వీర రాఘవరెడ్డి. రమణయ్య, నాగూర్. శివయ్య. నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## కాణిపాకం గణనాధుని హుండీ ఆదాయం రూ:1,31,12,759



**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో గురువారం ఉదయం లెక్కించగా రూ.1,31,12,759లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్ తెలిపారు. అందులో బంగారం 19 గ్రాములు, వెండి 1 కేజీ, 420 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.11,360లు, నిత్య అన్నదాన పథకం ద్వారా రూ.28,646లు, యుఎస్ఏ 376, డాలర్లు, యు ఎ ఇ 75 ధీరామ్స్, మలేషియా 10,రింగ్ట్స్, ఈయూరో 60, ఇంగ్లాండ్ 75 పౌండ్స్, వంటి ఆదాయం 23 రోజులకు వచ్చినట్లు ఈఓ వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమం లో ఏఈఓలు రవీంద్ర బాబు,విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరి మాధవ రెడ్డి, పర్య వేక్షకులు బాలరంగ స్వామి, కోదండపాణి, శ్రీధర్ బాబు,బాలరంగ స్వామి మల్లికార్జున, హుండీ ఇన్స్పెక్టర్, సుబ్రమణ్యం నాయుడు, సేవకులు, ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూని యన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నార ని ఆలయ ఈవో పట్టేం గురుప్రసాద్ పేర్కొన్నారు.

### కాణిపాకంఆలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో గత రెండు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవాలు లోభాగంగా గురువారం ఉదయం నుంచి పూజాది కార్యక్రమాల్లో భాగంగా అవభృధ యాగ పూజ, స్తండిల మండలేశ్వర పూజ, హోమం వ్రత సమర్పణ, మహా పవిత్ర సమర్పణ, మహా పూర్ణాహుతి, మహాదీపారాధన, యాత్రధానము, స్తపనాభిషేకం, మొదలుగును విశేష పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణధికారి పట్టెం గురు ప్రసాద్, ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సూపరెంటెంట్ కోదండపాణి, వాసు, బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్సై, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కడిక్కడే సమస్య పరిష్కారం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ 6 వార్డ్ బీసీ కాలనీలో నీటి సమస్యతో తాగునీరు బోరుకి కరెంట్ సమస్య ఉందని ప్రజలు తెలపడంతో టీడీపి ఇన్చార్జి పి.ఎస్. మునిరత్నం, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ లు వెంటనే స్పందించి కరెంటు ఫోలును నీటి బోరు ప్రక్కన నాటించడం సమస్యను పరిష్కరించడం జరిగిందని మున్సిపల్ టిడిపి ప్రధాన కార్యదర్శి కె.ఆర్ముగం తెలిపారు.ఆయన మాట్లాడుతూ సమస్య తెలిసిన వెంటనే కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసి వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు చెప్పడంతో వెంటనే అక్కడ సమస్య ఏమని తెలుసుకుని గురువారం కరెంటు ఫోలు నాటడం జరిగిందని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి 25 నుండి సమ్మెలోకి

**-108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ వెల్లడి**




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఏపీ 108 సర్వీసులలో విధులు నిర్వహిస్తున్న .. (ఇ.ఎంటి,పైలెట్) ఉద్యోగుల సుదీర్ఘకాల అపరిష్కృత సమస్యల పరిష్కార సాధనకై తప్పనిసరి పరిస్థితులలో ఈ నెల 25 నుండి సమ్మెకు వెళ్తున్నామని..108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కిరణ్ కుమార్, మహేష్, కన్నెప్పగారి కేశవులు, సునీల్, శ్రీదేవి, మునిరాజా,ఊహ, మాధవ్, సుధాకర్ ,బాల ఓబులయ్యాలు వెల్లడించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియాతో వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు వేలకు పైగా 108 అంబులెన్సులు ఉన్నాయని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు తదితర సందర్భాలలో ప్రాణాలు కోల్పోతున్న వారిని తాము కాపాడుతున్నాం అన్నారు.అలాంటి తమ కుటుంబాల్లో ఆర్థికంగా పడుతున్న కష్టాలకు పరిష్కారం కోసమే..తాము ఈ సమ్మెకు దిగుతున్నామని స్పష్టం చేశారు.కాంట్రాక్ట్ కింద పని చేస్తున్న తమను ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

## ఆపద్బాంధవుల ఆకలి కేకలు- ఇక ప్రత్యక్ష సమ్మె






**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఆపద సమయంలో అత్యవసర వైద్యసేవలందించే 108 వాహనాల సిబ్బందికి ప్రస్తుతం కష్టాలొచ్చాయి. మూడు నెలల నుంచి వేతనాలు అందలేదు. ఇచ్చే కొంత మొత్తం లోనే కుటుంబాలను పోషిస్తున్నా మని, అది కూడా నెలవారీగా ఇవ్వకపోతే జీవనం ఎలా సాగించాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారు వారి మొర ఆలకించినట్లు లేదు. కనీసం దసరా, దీపావళి పండుగల పూటైనా , పాలకులు దయచూపుతారని ఆశించినా నిరాశే మిగిలింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి అమల్లోకి తెచ్చిన 108 అంబులెన్సులు ప్రజలకు సేవలు అందించడం లో ముందున్నాయి. వీటిని ప్రారంబించక మునుపు అత్యవసర సేవలకోసం ఆసుపత్రిలకు వెళ్ళాలంటే అద్దెవాహనాలకోసం గంటల తరబడి ఎదురుచూసి, వారు చెప్పిన అద్దె చెల్లించాల్సి వచ్చేది. ఆ దయనీయ పరిస్థితి నుంచి ఈ అంబులెన్సులు గట్టెక్కించాయి.పైసా ఖర్చులేకుండా, జాప్యం లేకుండా ఫోన్ చేసిన నిమిషాల్లోనే మన ముందుకు చేరుకుంటూ, వైద్య సేవలలో కీలకంగా మారిపోయాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న అంబులెన్సులలో విధులలో ఉంటున్న ఉద్యోగులకు ప్రభుత్వం వేతన చెల్లింపులలో జాప్యం చేస్తుంది. జులై వేతనం ఆలస్యంగా చెల్లించారు. ఆగష్టు, సెప్టెంబర్ తో పాటు అక్టోబర్ కు సంబందించి మూడునెలల జీతాలు చెల్లించాల్సిఉందని, అరబిందో నిర్వహణ సంస్థ, గర్నమెంట్, లేబర్ కమిషనర్ కు 108 రాష్ట్రకమిటీ సమ్మెనోటీసులు ఇచ్చారని, వారి డిమాండ్స్ ను ఈనెల 25లోపల తీర్చక పోతే ప్రత్యక్ష సమ్మె తప్పదని స్థానిక తహాశీల్దార్‌కు, మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం చౌడేపల్లిలో పనిచేస్తున్నటువంటి టెక్నిషియన్ గణేష్,పైలట్ ప్రసాద్ సమర్పించారు.

### ఫలించిన ఎమ్మెల్యే గురజాల ప్రయత్నాలు...

## అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు నగరానికి 0.785 టీఎంసీల నీరు కేటాయింపు

**- ఫలిస్తున్న చిత్తూరు వాసుల దశాబ్దాల కల**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రయత్నాలు ఫలిస్తూ.. చిత్తూరు నగరానికి అడవిపల్లి రిజర్వాయర్ నుండి నీటిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అడవిపల్లె రిజర్వాయర్ నుండి చిత్తూరు నగర పాలక సంస్థ నీటి అవసరాల కోసం 0.785 టీఎంసీల నీటిని కేటాయిస్తూ, పలు మార్గదర్శకాలతో జీవోఆర్టీ 395 ను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్ జారీ చేశారు. చిత్తూరు నగర నీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించిన అడవిపల్లి రిజర్వాయర్ నుండి పైప్ లైన్ ఏర్పాటు ప్రాజెక్టును గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అడివిపల్లి పైప్ లైన్ ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల్లో చిత్తూరు నగర నీటి అవసరాలు తీరుస్తానని, అడవిపల్లి రిజర్వాయర్ పైప్ లైన్ ప్రాజెక్టును పూర్తి చేయించి నీటి సరఫరా చేస్తామని హామీ ఇస్తూ.. ఎన్నికలకు ముందే ప్రాజెక్ట్ ను సందర్శించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రాజెక్టును మళ్ళీ పట్టాలెక్కించి పనులు వేగంగా జరిగేలా పబ్లిక్ హెల్త్, సాగునీటిపారుదల, మున్సిపల్ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు. నేషనల్ హైవే, రెవెన్యూ సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సాంకేతిక ఇబ్బందులను తొలగించారు. రిజర్వాయర్ నుండి నీటిని కేటాయించాలని నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి విన్నవించారు. బుధవారం నాడు శాసనసభలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగా ఒకవైపు ప్రాజెక్టు పైప్ లైన్ పనులు వేగవంతంగా సాగుతుండగా.. మరోవైపు నీటి కేటాయింపులను ప్రభుత్వం పూర్తి చేసింది. దశాబ్దాలుగా చిత్తూరును వేధిస్తున్న నీటి సమస్యకు ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ముందుకు కదులుతున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ఆటంకాలు అన్ని తొలగడంతో త్వరలోనే చిత్తూరుకు అడవి పల్లి రిజర్వాయర్ నుంచి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా అయ్యేందుకు మార్గం సుగమయింది. తక్కువ సమయంలోనే అడ్డంకులను తొలగించి, నీటి కేటాయింపులు, సరఫరా పనులు వేగవంతం చేయడంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చొరవను నగరవాసులు అభినందిస్తూ.. హర్షం వ్యక్తం చేస్తున్నారు చిత్తూరు భగీరథుడుగా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్.





పాత చిత్రాలు

## బాలుర గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థులకు జ్వరాలు

**పుత్తూరు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థులు జ్వరాలతో బాధపడుతున్నారు. ఈ పాఠశాలలో గత రెండు రోజులుగా దాదాపు 30 మంది విద్యార్థులు జ్వరతీవ్రతతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక పాఠశాల ప్రధాన ఆచార్యులు శ్రీనివాసులు అస్వస్థతకు గురైన విద్యార్థులను ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు. దీంతో అక్కడ వైద్యులు విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. అయితే పలువురు విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నట్టు సమాచారం. దీనిపై సంబంధిత అధికారులు, వైద్యులు స్పందించాల్సి ఉంది.

**సంక్షేమం గాలికి:** గత నాలుగైదు మాసాలుగా ఈ గురుకుల పాఠశాలలో సంక్షేమం విషయం అటకెక్కిందని, కనీసం తల్లిదండ్రుల సమావేశాలు కూడా ఏర్పాటు చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. వైద్యాధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఆదిమూలం రేపు అసెంబ్లీ నుండి వచ్చి విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ సత్యవేడు బీసీ బాలుర గురుకుల పాఠశాలలో జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా డిఎం హెచ్ఓ శ్రీహరిని ఫోన్ ద్వారా కోరారు. విజయవాడ అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యే కు సత్యవేడు గురుకుల పాఠశాలలో విద్యార్థులు జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం అందింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు ఫోన్ చేసి పరిస్థితి పై ఆరా తీశారు. అలాగే సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు, డిఎం హెచ్ఓ శ్రీహరికి ఫోన్ చేసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. శుక్రవారం అసెంబ్లీ నుండి సత్యవేడు ఆస్పత్రికి, గురుకుల పాఠశాలకు చేరుకుని విద్యార్థులను పరామర్శిస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. బాలల దినోత్సవం రోజున విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి విద్యార్థి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తరఫున మెరుగైన వైద్యం అందించడానికి అన్ని విధాల కృషి చేస్తానని ఆదిమూలం భరోసా కల్పించారు.





## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు విద్యుత్ శాఖ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియ ప్రారంభం ప్రారంభించామని వీటిపై వస్తున్న అపోహలను తొలగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఈ ఎస్ ఎల్ సంస్థ ద్వారా ఆన్లైన్లో ఊర్జా వీర్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ లో వినియోగదారులు తమకు కావలసిన ఫైవ్ స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ పరికరాలను రిజిస్ట్రేషన్ చేసుకుంటే నేరుగా ఇంటికి చేరుతాయని పేర్కొన్నారు. దీనివల్ల విద్యుత్తు ఆదాతో పాటు. అదనపు చార్జీల భారం ఉన్న దని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు ఆన్లైన్లో బుక్ చేసుకున్న విద్యుత్ పరికరాలు నేరుగా వినియోగదారుని ఇంటికి చేరుతాయని వాటిని ఇంటికి సక్రమంగా అమర్చిన వారికి కమిషన్ కూడా ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ స్కీములో భాగంగా మార్చి 2025 నాటికి అన్ని చోట్లా స్మార్ట్ మీటర్లు పెట్టాలని కేంద్రం స్పష్టం చేసిందని. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించే విధంగా సరియైన విద్యుత్ డేటా ను అందజేసే విధంగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో గృహ. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నామని స్పష్టం చేశారు. రియల్ టైమ్ డేటా తీసుకునేందుకు స్మార్ట్ మీటర్లు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. స్మార్ట్ మీటర్లపై అపోహలొద్దని అంతా పారదర్శకంగానే సాగుతోందని తెలియజేశారు.స్మార్ట్ విద్యుత్ మీటరింగ్ వల్ల ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ వ్యవస్థ వినియోగదారులకు మరింత వివరణాత్మక విద్యుత్ వినియోగ సమాచారాన్ని అందించగలదనీ, విద్యుత్ ఆదా, తగ్గించే లక్ష్యాన్ని సాధించడానికి వారి విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా నిర్వహించగలుగుతుంది. కాబట్టి ప్రజలందరూ స్మార్ట్ మీటర్లు పెట్టుకోవాల్సిందిగా ఆయన విద్యుత్ వినియోగదారులను కోరారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో...

# వాహనాలు మార్పు దేనికోసం..? నిధి నిక్షేపాలు కోసమా..?

### - అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు, భక్తులు



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆది కాలం నుండి వాహనాలు నిలుపుతున్న స్థలాన్ని దేవస్థానం అధికారులు మార్పు చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న అధికారులు దీన్ని ప్రయోగశాలగా మార్చేశారు ఏ పని ఎందుకు చేస్తారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. దేవదాయ శాఖలో వివిధ హోదాలల్లో పని చేసిన ఒక అధికారి మంచి పరిపాలన దక్షుడుగా పని చేశారు. దేవస్థానం సిబ్బందిని అదుపులో పెట్టడం. మారు వేషంలో తిరగడం. పాలనను పరుగులు తీయించడంలో దిట్ట. వివాదాలకు కూడా కేంద్ర బిందువు అనే ఆరోపణలు కూడా ఉన్నాయి. మరో 12 ఏళ్లపాటు దేవదాయ శాఖలో ఉంటానని ఆయన గొప్పగా చెప్పుకుంటున్నారు. అటువంటి అధికారి శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు ప్రయోగాలు చేశారు. వీటిలో బంగారు వాహనాలు స్థలం మార్పు కూడా ఒకటి. ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తర్వాత భక్తులు రెండు వైపులా ఉన్న బంగారు వాహనాలను చూసి ఆనందించేవారు. ఆ అధికారి వాహనాలు స్థలాన్ని మార్పు చేశారు. భక్తులకు ఇబ్బంది కలిగించే ప్రాంతంలో ఉంటే వాటిని మార్పు చేశారని భావించవచ్చు. అయితే ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. అంతేగాకుండా భక్తులకు ఇబ్బంది కలిగించే ప్రాంతంలో వాటిని ఏర్పాటు చేయించారు. అధికారులు. సిబ్బందిని పక్కన పెట్టుకుని ఆదేశాలు ఇవ్వడం. పనులు చేయించడం ఆయనకు ఇబ్బంది. ఎందుకంటే ఒక జేబులో స్కానరు. మరో జేబులో ఆయుధం ఉంటుందని ఆయనను బాగా ఎరిగిన వారు అంటున్న మాటలు. అందువల్ల ఆయన కింది స్థాయి అధికారులను. సిబ్బం దిని దగ్గరకు రానివ్వరు. ఎందుకంటే ఆయన డ్రాయరు జేబులో స్కానర్ ఎప్పుడు ఏ విధంగా శబ్దం చేస్తుందో వారు వినకూడదని. నిధి నిక్షేపాలను కనిపెట్టే స్కానర్ను ఆయన నిత్యం జేబులో పెట్టుకొని తిరుగుతుంటారని. శబ్దా లు ఆధారంగా నిధి నిక్షేపాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఆయన అంచనా వేస్తుంటారని. అదేవిధంగా గతంలో కొన్ని ఆలయాలలో నిధి నిక్షేపాలను తీయడంలో విజయం సాధించారనే ఆరోపణలున్నాయి. స్కానర్ సెల్ ఫోన్ పరిమాణంలో ఉంటుందట. ఆయుధానికి సంబంధించిన లైసెన్స్ కూడా ఉందని అంటున్నారు. దేవదాయ శాఖలో పనిచేసే అధికారికి ఆయుధం అవసరం ఎందుకో. ఎవరికీ ఇబ్బంది కలిగించని ప్రాంతంలో ఉండిన వాహనాలను మృత్యుంజయ స్వామి పక్కకు మార్పు చేశారు. దీనివల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలకు మురికి అంటుకుంటున్నది. ప్రతి గురువారం దక్షిణామూర్తికి విశేషంగా అభిషేకాలు జరుగుతాయి. సుమారు నాలుగు గంటలు పాటు ప్రధాన గేటును మూసి వేయడం వల్ల భక్తులు మృత్యుంజయ స్వామికి వెనుక వైపు ఉన్న చిన్న మార్గం నుంచి బయటకు వెళ్లాలి. దీనివల్ల వాహనాలు అడ్డుగా ఉన్నాయి. అంతేగాకుండా వంటశాలకు పక్కనే ఆదిశేషుని వాహనాన్ని ఏర్పాటు చేశారు. పరస్పర విరుద్ధమైన వృషభం. సింహ వాహనాలును పక్క పక్కన ఏర్పాటు చేయడం ఒక సంకేతమని. వంటశాలకు పక్కనే ఆదిశేషుని వాహనాన్ని ఏర్పాటు చేయడం మరో సంకేతమని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 750 రూపాయలు రాహు కేతు మండపాన్ని. కాశీ విశ్వనాథ స్వామి ఆలయాన్ని తిరిగి నిర్మించాలని ఆ అధికారి ఆలోచన చేసినట్లు కూడా సమాచారం. నిధి నిక్షేపాలు కోసం వాటిని తిరిగి నిర్మించాలనే ప్రతిపాదన చేసినట్లు ప్రచారం. ఆలయానికి వస్తున్న భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడం. మంచి దర్శనం చేయించడం.. వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలపై అధికారులు దృష్టి పెట్టకుండా ఇటువంటి వ్యవహారాలకు పాల్పడుతూ ఉండడంతో అనుమానాలొస్తున్నాయి. చంద్రశేఖరుడైన వాయిలింగేశుడు తన మూడో నేత్రంతో చూసి ఆయన్ను సాగనంపారా అని భక్తులు భావిస్తున్నారు. అయితే ఆయన తిరిగి ఈ ఆలయానికి వచ్చి అనుకున్నది సాధిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు.

- శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్

## శ్రీకాళహస్తిలో గ్రామ సింహాలుపై చర్యలు తీసుకోండి

### - ప్రతిరోజూ కుక్కకాటుకు గురవుతున్న ప్రజలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం, మున్సిపల్ పరిధిలో వీధి కుక్కలు స్వైరవిహారం అంతా ఇంతా కాదు. రోడ్లపై అడుగుపెడితే ఏ కుక్క దాడి చేస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా పట్టణ నడిబొడులో ఆర్టీసీ బస్టాండ్. ఎస్ డి కె నగర్. ప్రధాన రహదారులపై గ్రామ సింహాల దాడి అంతా అంతా కాదు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బం దిని వివరణ కోరగా రోజుకు 40 కేసులు నమోదు అవుతున్నాయని వ్యాక్సిన్స్ కూడా వచ్చిన వారికి అందిస్తున్నామని సిబ్బంది తెలిపారు. అయితే గ్రేట్ 1లో ఉన్న మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పట్టణంలో ఉన్న గ్రామ సింహాలపై చర్యలు తీసుకోవాలని. స్థానికులు కోరుతున్నారు. దీంతో ఒకేరోజు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బార్ పక్కన ఉన్న వీధిలో ఒక కుక్క. నలుగురిని కాటు వేయడం సంఘటన చోటు చేసుకుంది. అయితే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అత్యవసర విభాగంలో ఉన్న సిబ్బంది ప్రతిరోజూ సుమారు 40 కేసులు వస్తున్నాయని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టణంలో వీది కుక్కలను నివారించాలంటే మున్సిపల్ అధికారులుతోనే సాధ్యమవుతుందని గత ప్రభుత్వంలో ప్రత్యేక మెగా ఏర్పాటు చేసి సొంత కుక్కలకు వ్యాక్సిన్ వేసుకోవాలని తెలిపిన సిబ్బంది. ప్రస్తుతం వర్షాకాలంలో పరిస్థితులు అర్థం చేసుకొని వార్డ్ సింహాలను లేకుండా చూడాల్సిన పరిస్థితి అధికారులకే ఉందని స్థానికులు కోరుతున్నారు.

## భూ సర్వే రాళ్లపై మాజీ సీఎం బొమ్మల తొలగింపు



**గూడూరు, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి బొమ్మలు పిచ్చి రాష్ట్ర ప్రజల నెత్తిన మరో భారం పడుతోంది. మాజీ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ పథకాన్ని తన స్వంత పథకం అన్నట్లు ప్రభుత్వ ఖజానాకు భారమైన నిర్లక్ష్యంగా వ్యవహరించి పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం చేయడం విశేషం. ప్రభుత్వం మారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శనం మేరకు భూముల సర్వే కు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఇప్పటికే రీ–సర్వేపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రైతుల నుంచి వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇదే సమయంలో మాజీ ముఖ్యమంత్రి బొమ్మల పిచ్చితో నిబంధనలకు విరుద్ధంగా సర్వే రాళ్లపై వేయించిన బొమ్మలు తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా జగనన్న భూ రక్షా పథకం సర్వే రాళ్లపై వేసిన జగన్ బొమ్మలు, జగన్ పేరు తొలగించి కేవలం సమగ్ర భూ సర్వే 2024 అన్న విధంగా ఉండే విధంగా నిర్ణయించారు. అందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల సర్వే పూర్తైన గ్రామాల్లో వేసిన వేయాల్సిన రాళ్లపై పేరు, బొమ్మలు తొలగిస్తున్నారు. డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో తొలగించే కార్యక్రమం చురుగ్గా సాగుతున్నాయి. చిల్లకూరు మండలం కడిగేడు రెవిన్యూ గ్రామంలో ఉన్న సొసైటీ గోడౌన్ ఆవరణలో ఉన్న సర్వే రాళ్ల మీద మాజీ ముఖ్యమంత్రి బొమ్మ పేర్లను తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పచ్చ వెంకటేశ్వర నాయుడు ముస్లిం మైనార్టీ నాయకుడు మజీద్, విలేజ్ సర్వేర్లు శశి తరుణ్ గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

## వరసిద్ధునికి రూ.100,116 విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి చిత్తూరు జిల్లా తిమ్మసముద్రంకు చెందిన తులసి కృష్ణ కుటుంబ సభ్యులు శక్రవారం ఉదయం 1,00,116 రూపాయలు విరాళంగా ఆలయ ఎఈఓ రవీంద్రబాబు చేతుల మీదగా అందజేశారు. ఈ విరాళ ధాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి ఆలయ ఎఈఓ స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పెద్ద కన్నలి శ్మశానానికి వెళ్లాలంటే నరకయాతన

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద కన్నలి గ్రామంలో స్మశానానికి పోవటానికి ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఆరు లైన్ల రహదారి ఏర్పాటు చేసిన మెగా కంపెనీ స్మశానానికి పోవు దారి పైన వెళ్లడంతో దానికి అండర్ బ్రిడ్జి నిర్మించారు. పెద్ద కన్నలి గ్రామానికి స్మశానానికి పోయే దారిని ఏర్పాటు చేయకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద కన్నెల్లి గ్రామంలో గ్రామస్థులు ఒకరు స్వర్గస్తులు కావడంతో స్మశానానికి పోవడానికి వెళ్లగా అక్కడ మోకాళ్ళ లోతు బురద మయమై నరకయాతన పడ్డారు. దీనిపై అధికారులు స్పందించి రోడ్డును ఏర్పాటు చేయగలరని గ్రామస్తులు ప్రార్థిస్తున్నారు.



## ప్రజా సమస్యలపై పోరాడండి... మీకు అండగా నేను ఉంటా

### - మాజీ సీయం జగన్‌తో కామిరెడ్డి భేటీ
### - మండల నేతలను జగన్‌కు పరిచయం చేసిన కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు మాసాలు అవుతున్న ప్రజలకు చేసింది ఏమీ లేదు.దుర్మార్గమైన పాలన ద్వారా తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. అన్ని వ్యవస్థల్లో అవినీతి పెచ్చుమీరుతుంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందడం లేదు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ప్రజలందరికి అందేవిధంగా ప్రజా సమస్యలపై పోరారండి మీకు అండగా నేను ఉంటా నంటూ మండలంలోని వైసీపీ నేతలకు మాజీ సీయం వై.యస్ జగన్ మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసీపీ నేతలు తాడేపల్లి లోని వై.యస్ జగన్ మోహన్ రెడ్డి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నియోజకవర్గంలో ఉన్న పలు రాజకీయ విషయాలను మాజీ సీయంతో చర్చించారు. అనంతరం ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం కష్టపడి పనిచేసిన నేతలను అధినేత జగన్ కు పరిచయం చేశారు.ఈ సందర్బంగా వై.యస్ జగన్ మండల వైసీపీ నేతలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారిని భుజం తట్టి ప్రోత్సహించారు. వైసీపీ కోసం మీరు చేసే ప్రతి కష్టానికి గుర్తింపు ఉంటుందంటూ భుజం తట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపీ బిసిసెల్ అధ్యక్షులు ఎల్లు మోహన్ నాయకులు గంజి దయా కృష్ణా యాదవ్,అనంద్ తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని మహిళ మృతి



**తడ, మేజర్ న్యూస్:** మండలంలోని ఎస్ ఆర్ కండ్రిగ ప్రాంతానికి చెందిన కె సుధా (48) భర్త కుమార్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ గతంలో తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరుగుతున్నట్లు ఆ తర్వాత కుటుంబ సభ్యులు సర్ది చెప్పగా ఒకటిన్నర సంవత్సరం నుండి తాగుడు మానేసి బుద్ధిగా పనిచేసుకుంటున్నట్లు మరల 13 11 2024 బుధవారం మృతురాలి వద్ద ఖర్చులకు నిమిత్తం రూ 500 రూపాయలు తీసుకొని పనికి వెళ్ళొస్తానని చెప్పి పనికి వెళ్లకుండా రూ 500 రూపాయలకు మద్యం తాగి రావడంతో మృతురాలు మనస్థాపానికి గురై మేకల దొడ్డిలోకి వెళ్లి చీరతో ఉరివేసు కోవడంతో భర్త కుమార్ చెన్నై స్టాన్లీ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున చనిపోవడంతో మృతురాలు కుమారుడు ప్రేమ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తడ ఎస్సై కే కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా ఎస్. విజయశేఖర్ బాధ్యతలు స్వీకరణ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీగా ఎస్. విజయశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన డిఎస్పీల సాధారణ బదిలిలో భాగంగా హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తూ గురువారం ఉదయం నగరం లోని స్థానిక మహిళా పోలీసు స్టేషన్ నందు తన కార్యాలయములో బాధ్యతలు స్వీకరించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎండి నకీ ఉల్లా ఖాన్ చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష సీనియర్ నాయకులు పోలీస్ గిరి పాల్గొని కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గురువులు పట్ల గౌరవప్రదంగా ఉండాలని గురువులు చెప్పే ప్రతి వాక్యాన్ని విద్యార్థులు అర్థం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరడం జరిగింది అంతేగాక నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి మీరంతా రాష్ట్ర దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలన్నారు గురువులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎప్పుడైతే ముందుకు వెళ్తారో అప్పుడు వారి భవిష్యత్తు ఎంతగానో బాగుంటుందని వారు తెలిపారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎండి నక్కి ఉల్లా ఖాన్ కు రాష్ట్ర ప్రభుత్వం అబుల్ కలాం లైఫ్ టైం అచీవ్ మెంట్అవార్డుతో సత్కరించడంతో టిడిపి నాయకులు ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** నేటి బాలలే భావి భారత భాగ్య విధాతలు అన్నటువంటి జవహర్ లాల్ నెహ్రూ స్వతంత్ర పోరాట యోధులు, భారత మొదటి ప్రధాని జయంతి జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా డీ.ఎం.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఘన నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయులు కేశవులు అధ్యక్షతన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు,వైస్ చైర్మన్ సంధ్య రాణి ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ క్రీడా పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసి కృష్ణయ్య, గ్రామ పెద్దలు సోమసుందర్ పిళ్ళై,సుధాకర్ ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి,వెంకటరమణయ్య,డిల్లి బాబు, రంజిత్ కుమార్, రాములు, వ్యాయమ ఉపాధ్యాయులు తిరుమల రాజు, సుమతీ, హరి ప్రకాష్ బహుమతులు అందించారు.

## కరియ మాణిక్యస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం



**నగరి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీభూనీళాదేవి సమేత శ్రీ కరియమాణిక్య స్వామివారికి పవిత్రోత్సవ సేవ అత్యంత వైభవంగా జరుప నిర్ణయించింది. శ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక శుద్ధ పౌర్ణమి రోజు పవిత్ర సమర్పణగా జరుగు ఈ ఉత్సవంలో అంకురార్పణం, అగ్నిప్రతిష్ఠ, నవకలశ స్థాపన, పవిత్ర ప్రతిష్ఠ, విశేష హెూమం, పవిత్ర సమర్పణ, వీధి ఉత్సవం, పూర్ణాహుతి, ప్రార్థన అను వైదిక కార్యక్రమములతో వైఖానస భగవచ్ఛాస్త్ర రీత్యా 2024 నవంబరు 14, 15 ఈ రెండు తేదీలందు జరుపబడునని తెలియజేసారు.

## నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి 200 లీటర్ల నాటసార ఊట ధ్వంసం చేశారు. సిఐ హనుమంతప్ప పర్యవేక్షణలో ఎస్సై రాజకుమార్ తన సిబ్బందితో కలిసి కార్వేటినగరం మండలం కోటార్వేడు గ్రామ పరిసర ప్రాంతాలలో సారాయి తయారీ, సారాయి అక్రమ నిలువ గురించి రైడ్ చేసి సుమారు 200 లీటర్ల నాటు సారాయిని ధ్వంసం చేసి 15 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సారాయిని తయారుచేసినా, అమ్మిన, ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసి ఇతరులకు అమ్మిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాం, గోపిశెట్టిపల్లి, కొటార్వేడు, గ్రామాల్లో పోలీసులు నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి రైతులకు ఉద్యానశాఖ శిక్షణ

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మామిడి పూత పిందె సమయంలో తీయాల్సిన జాగ్రత్తలపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఉద్యాన అధికారి వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10–30 గంటలకు పెద్దపంజాణి, గంగవరం మండల మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధ్వర్యంలో స్థానిక పెద్దపంజాణి ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో మామిడి పూత పిందె సమయంలో తీయాల్సిన జాగ్రత్తలపై రైతులకు శిక్షణ కార్యక్రమం జిల్లా ఉద్యాన అధికారి, శాస్త్రవేత్తలతో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పెద్దపంజాణి మరియు గంగవరం మండలంలోని మామిడి రైతులందరూ హాజరై మామిడి సాగులో మేటి పద్ధతులు తెలుసుకొని, మామిడి పూత, పిందె సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుసుకొని మామిడిలో అధిక దిగుబడులు పొందాలని ఈ సందర్భంగా రైతులను కోరారు.

## ఘనంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో ఈ వేడుకలు జరిగాయి. నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ భారతదేశానికి తొలి ప్రధానిగా, అత్యధిక కాలం అంటే ఆరుసార్లు ఆ పదవి చేపట్టిన ప్రధానిగా కూడా జవహర్లాల్ నెహ్రూ రికార్డు సృష్టించారని చెప్పారు. నేడు భారతదేశ అన్ని రంగాల్లో ముఖ్యంగా ఆర్థికంగా బలోపేతం కావడానికి తొలి ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు, అనుసరించిన విధానాలే కారణం అని చెప్పారు. పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డ రెడ్డి రాం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకు రావడానికి నెహ్రూ తన జీవితాన్ని పణంగా పెట్టారన్నారు. మహాత్మా గాంధీ తర్వాత ఉద్యమ పోరాటంలో రెండవ స్థానంలో నిలిచి దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో భారతదేశం లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి స్ఫూర్తితో ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా తయారై దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, డిసిసి ప్రధాన కార్యదర్శి ఐరాల లోకేష్, ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి గోపి, అలాగే వెంకటరామయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎంని కలిసిన ఎంపీపీ వసుంధర

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని విజయవాడ తాడేపల్లిలోని నివాసంలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్ వర్యులు ఎమ్మెల్సీ భరత్ పుట్టినరోజు సందర్భంగా సతీ సమేతంగా వెళ్లి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్‌కు జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీధితో పాటు శాంతిపురం మండల ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి, వైసీపీ నేత కోదండ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని విజయవాడ తాడేపల్లి లోని నివాసంలో కలిసారు.

## ఇళ్ల స్థలాల కోసం ధర్నాకు సిపిఐ పిలుపు



వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో నిరుపేదలకు మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు పక్కా ఇళ్లకు ప్రభుత్వం మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సచివాలయాల వద్ద ధర్నా వ్యక్తిగత అర్జీలు సమర్పణ పోరాట కార్యక్రమాన్ని పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పై కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంటు పట్టణాలలో ఒక సెంటు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆ ఇంటి స్థలాలు కూడా గ్రామాలకు పట్టణాలకు సుదూర ప్రాంతాల్లో నివాసయోగ్యం కానీ స్థలాల్లో ఇవ్వడం జరిగింది ఇప్పటికి చాలామంది పేదలకు ఎల్లల స్థలాలు చూపించలేదుని చిన్ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు ఒకటిన్నర సెంటు ఇంటి స్థలం పేదలకు నివాసానికి ఏమాత్రం సరిపోదని అలాగే గృహ నిర్మాణానికి కేవలం రూ.1 లక్ష, 80వేలతో బేస్ మట్టం కూడా వేయలేని పరిస్థితుల్లో ఇసుక కంకర సిమెంట్ ఇతర సామాగ్రి ధరలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్ర చంద్రశేఖర్ వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు దొడ్డి సిద్దులయ్య సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు నాగార్జున, మురళి, సిపిఐ నాయకుల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలి




**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అంశాల పై చర్చించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారుఎదుర్కొంటున్న స మస్యల పరిష్కారానికి కృ షి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అ ర్హులకు అందేలా చూడాలని అన్నారు.గ్రామాల అభివృద్ధి లక్షంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతికి జానాభా ప్రాతిపదికన నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి, ఎంపీడీవో కె.సురేష్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ ఎం. రాజేంద్ర, ఎంఈఓ మునిరత్నం, సిడిపిఓ ఉమామహేశ్వరి, పలు శాఖల అధికారులు, వైద్యులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకోవాలని ఈనెల 14వ నుంచి ఇంటి వద్ద క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య తెలిపారు .ఈ సందర్భంగా గుడిపాల మండల కేంద్రంలో బట్టువల్లూరు గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి ఇంటిలో 18 సంవత్సరాలు నిండిన ప్రజలందరికీ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని స్క్రీనింగ్ తోనే సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ సులభంగా తరిమికొట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ఎటువంటి సందేహాలు లేకుండా ఆలస్యం చేయకుండా పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధులు నిర్ధారణ పరీక్షలు నిర్వహణ ప్రారంభం అవుతుందని ప్రతి కార్యకర్త రోజుకి ఐదు ఇండ్లను, సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ద్వారా పరీక్ష నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, చంద్రశేఖర్, విజయ, ఆశ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాంబశివ నాయుడు, గోవిందరాజులు, యోగానంద, పాల్గొన్నారు.

## కొద్దిపాటి వర్షానికి రోడ్లు జలమయం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్, సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు కొద్దిపాటి వర్షం కురిస్తే రోడ్లు జలమయమవుతున్నాయి స్థానికులు, పాదచారులు, వాహనదారులకు రాకపోకలు అంతరాయం ఏర్పడుతోంది. కాలువల్లో చెత్త చెదారం నిండిపోవడం వల్ల నీరు రోడ్డు పై నిలుస్తున్నది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు నిబంధన లేకుండా జనధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

**- మున్సిపల్ చైర్మన్ హలీం బాషా**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని 16వ సచివాలయాన్ని మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది కార్యాలయం నందు ప్రజలు నుండి వచ్చిన వినతుల రికార్డులను ఆయన పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులు సూచించారు అదేవిధంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న జనన ధ్రువీకరణ పత్రాల సమస్యలను పరిష్కరించాలని కోరారు ఎలాంటి నిబంధన లేకుండా విద్యార్థులందరికీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆయన కోరారు సచివాలయ అధికారులు ప్రజలతో మమేకము అయ్యి ఎప్పటికప్పుడు వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం బాలాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. వివిధ రకాల పోటీలల్లో విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రసాద్ బహుమతులు ప్రదానం చేసారు. ఉపాధ్యాయులు విజయచంద్రిక, రాధకుమారి, వెంకటేశు, గోపి, వెంకమరాజు, విజయకుమార్, విజయవర్మ, లక్ష్మీపతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీనగర్ కాలనీ నందు అందరికీ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని యూపీఎస్సీ పాతపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశ ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాల పైబడిన వారందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 30 సంవత్సరముల పైబడిన స్త్రీలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, స్వీయ పరీక్ష ద్వారా క్యాన్సర్ ను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకొన్నా వ్యాధి నివారించవచ్చునని తెలియజేయడం జరిగింది. అనంతరం ఆరోగ్య సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఆరోగ్య సిబ్బందిచే నిర్వహించబడువు పరీక్షలను తప్పక చేయించుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బంది అడుగు ప్రశ్నలకు తప్పక జవాబులు చెప్పి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్‌అధికారి జయశంకర్ ఆరోగ్య సిబ్బంది సుజాత, ఆశాలు నాగమణి,కైరున్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ,మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికలపై రెండు రోజులు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులకు హాజరు కావాలని చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ తెలిపారు. ఈనెల 15,16వ తేదీలలో స్థానిక మండల కార్యాలయాల ఆవరణంలోని శ్రీ శక్తి భవనంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా పంచాయతీల సర్పంచులు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు,స్థానిక కార్యదర్శులు, అధికారులు పాల్గొనాలని ఓ ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 17వ తేదీన మండల సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించనున్నట్లు కూడా ఓ ప్రకటనలో తెలియజేశారు.

## చిత్తూరు జిల్లా మీడియా సమావేశానికి
# డీకే చైతన్య ఆదికేశవులుకు ఆహ్వానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఏపీ మీడియా ఫెడరేషన్ చిత్తూరు జిల్లా మహాసభలకు ప్రముఖ పారిశ్రామికవేత్త డీకే చైతన్య ఆదికేశవులతో పాటు ఎమ్మెల్యేలను కూడా ఏపీ మీడియా కన్వీనర్ ఏరు గుత్తి బాలాజీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగాతిరుమలలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త డీకే చైతన్య ఆదికేశవులను అక్కడికి వెళ్లి పూల బొకే అందించి శాలవా కప్పి సన్మానించి కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సోమశేఖర్ నాయుడు, శ్యామ్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్, పగడాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు తెలిపారు. గురువారం చిత్తూరు నగరం లోని స్థానిక తపోవనం ఆశ్రమం సమీపంలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ఆవరణలో ట్రాఫిక్ సిఐ నిత్యబాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నిత్య బాబు మాట్లాడుతూ 1988 రోడ్డు నిబంధనల చట్టాలని వివరించి తప్పనిసరిగా వాటిని పాటించాలని, కూడలి లో ఉన్న గుర్తులను చూస్తూ మాత్రమే ముందుకు వెళ్ళాలని, వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ వినియో గించకూడదని తెలయజేశారు. రోడ్డుపై ఉన్న సూచిక బోర్డులను తప్పనిసరిగా పాటించాలనే సూచించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ఏజిఎం సురేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వెళ్ళాలని అతివేగంగా వెళ్ళకూడదని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగించి వాహనాన్ని నడపాలని పిల్లలు తెలుసుకుని, తల్లిదండ్రులకు, కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఆర్ ఐ చక్రి, ప్రిన్సిపాల్, సాగరిక, పాఠశాల అకడమిక్ డిన్ ఇక్బాల్, బ్యాచ్ ఇన్చార్జి దుర్గా ప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాలొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**కుప్పం, మేజర్ న్యూస్:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కుప్పంలోని గ్రంథాలయంలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కుప్పం నియోజకవర్గ విస్తరణ కమిటీ కన్వీనర్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపి, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మహేష్, టీచర్ సెల్వం గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల హాస్టల్‌కు స్ట్రీట్ లైట్లు వితరణ చేసిన వినుత కోటా



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా గిరిజన బాలికలు హాస్టల్ సందర్శించినప్పుడు కొన్ని సమస్యలు వినుతకి తెలపడం జరిగింది. సమస్యలను జిల్లా కలెక్టర్‌కి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి పరిష్కారానికి లెటర్ రాయడం జరిగింది. అత్యవసరంగా ఉన్న స్ట్రీట్ లైట్లు సమస్యను పరిష్కరించేందుకు వినుత కోటా తన సొంత ఖర్చుతో హాస్టల్ కి 6 స్ట్రీట్ లైట్లు గురువారం వితరణ చెయ్యడం జరిగింది. హాస్టల్ లో ఉన్న బాలికలు సమస్యలు చెప్పుకోవడానికి వీలుగా ఒక కంప్లైంట్ బాక్స్ కు ఏర్పాటు చెయ్యడం జరిగింది. పార్టీ నాయకుల ద్వారా లైట్లు, కంప్లైంట్ బాక్స్ ను ప్రిన్సిపాల్ కి అందజేశారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా స్కూల్ విద్యార్థినులకు స్వీట్లు. చాక్లెట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్. తోట గణేష్, జ్యోతి రామ్. రాజ్య లక్ష్మి. కవిత. రవి కుమార్ రెడ్డి. డుమ్ము రాయల్. వెంకటరమణ. సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా కోటా పెంచడం పట్ల సర్వత్ర హర్షం





**యాదమరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలలో ఉద్యోగ నిమకాలలో క్రీడా కోటా రెండు నుంచి మూడు శాతం పెంచడంపై పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్దులు, యువకులకు, ఆత్మస్థైర్యం తోచదువులతో పాటు, క్రీడాలలో ముందుకెల్లడం ఎంతో మంచి అవకాశం అని జిల్లా పిఆర్‌టియు మహిళ ఉపాధ్యక్షులు జె.హిమ బిందు సంతోషం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా మండలంలోని బాల, బాలికలందరికి పిఆర్‌టియు. పక్షాన శుభ అభి నందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు శివప్రసాద్, సురేష్ రెడ్డి,ఆనందపిళ్లె, తులసి ప్రసాద్,మోహన్ కుమార్, విశ్వనాథ్,కాంచన హరికృష్ణ, సుశీల, వెంకటరమణ, స్వర్ణలత, రేఖారాణి, లతరమణి, రాఘురాం, భాస్కర రెడ్డి, మురళి బాబు తదితరులు పాల్లొన్నారు.

## సార స్థావరాలపై దాడులు-ఊట ధ్వంసం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం నక్కలాంపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో సారా స్థావరాలపై దాడులు నిర్వహించి సారా ఊట ను ధ్వంసం చేసినట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. మండలంలోని నక్కలాంపల్లి అటవీ ప్రాంతంలో సార తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు గురువారం తమ సిబ్బందితో దాడులు జరగగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన వెయ్యి లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో సారా తయారు చేసే వ్యక్తుల వివరాలను అందజేయాలని, వివరాల అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. సారా విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై చెప్పారు.

## అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా కుమార్



గుడిపాల, మేజర్‌న్యూస్: ఎంపీడీవో కార్యాలయంలో ఏవో కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న ఈయనకు పదోన్నతి లభించడంతో ఇక్కడే ఏవోగా పోస్టింగ్ ఇవ్వడంతో ఎంపీడీవో శివరాజ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివరాజు ఏవో కి శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలాజీ నాయుడు, సాంబశివ నాయుడు, ఆనంద్ గౌడ్,బోడబ్బ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీ కొన్న లారీ : ఇద్దరికి గాయాలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఎదురెదురుగా వస్తున్న లారీలు ఢీకొన్న ఘటన చిత్తూరు మండల పరిధిలోని గోపాలపురం వద్ద గురువారం వేకువ జామున 3:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు చెన్నై నుంచి బెంగళూరు బెంగళూరు నుండి చెన్నైకు వెళ్తున్న రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో బలకృష్ణానన్ (27), రాజేష్ కుమార్ (35) ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ రెండు లారీలు ఇరుక్కపోవడంతో గంటసేపు జేసీబీ, క్రేన్ ల సాయంతో విడదీయడంతో వారిద్దరి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. ఈ ప్రమాదంలో 108 సిబ్బంది శివ, బాబీ సమయస్ఫూర్తితో లారీ క్యాబిల్ పైనే అత్యవసర వైద్యం ఇచ్చి రక్తస్రావాన్ని ఆపి ప్రాణాలను కాపాడి వారిని మెరుగైన చికిత్స కోసం చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించారు. ఈ సంఘటనతో దాదాపు రెండు గంటలసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. దీనిపై చిత్తూరు తాలూకా పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెలబల్లి నందు మండల విద్యాశాఖ అధికారి మించల శంకరయ్య భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన్నాని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెళ్లకూరు నందు ఐ.సి.డి.ఎస్ సూపర్ వైసర్ సాయి లక్ష్మి విద్యార్థులకు బాలల హక్కులను వివరించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగే నష్టాలను,ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను, ఫోక్సో కేసు చట్టాలను వివరించారు. అదేవిదంగా బాలల హక్కులు ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకునే విధంగా వారికి అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు విద్యార్థులకు తెలిపారు.

# అవగాహన ద్వారానే క్యాన్సర్ వ్యాధిని అరికట్టవచ్చు

**వరదయ్యపాలెం మత్తెరిమిట్ట గ్రామం క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వేంకటేశ్వర**



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ నివారణ చర్యలో భాగంగా ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలు క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే నిర్వహించి అను మానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి సరైన చికిత్స, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం వరదయ్యపాలెం మండలం మత్తెరిమిట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే కార్యక్రమం లో డిఎంహెచ్ఓతో కలిసికలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే జరుగు తోందని, ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని, ముందు జాగ్రత్త చర్యలు పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి నివారించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా రొమ్ము, నోటి, సర్వైకల్ క్యాన్సర్‌లను ముందుగా స్క్రీనింగ్ చేసి అరికట్టవచ్చని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధి, నివారణ మార్గాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వైద్య సిబ్బంది అందరూ ఈ రోజు నుంచి ఇంటింటికి వెళ్లి పై తెలిపిన మూడు రకాల క్యాన్సర్లకు సంబంధించి స్క్రీనింగ్‌తో పాటు బి.పి, డయాబెటిక్ పేషంట్లను కూడా స్క్రీనింగ్ చేయాడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మగ, ఆడవారికి ఓరల్ క్యాన్సర్, 18 పైబడిన ఆడవారికి బ్రెస్ట్ క్యాన్సర్, 30పైబడిన ఆడవారికి సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు కల వారిని ముందుగానే గుర్తించి వాళ్ళని మెడికల్ ఆఫీసర్ దగ్గరికి అలాగే ఎఫ్‌డిపీకి వచ్చినప్పుడు డాక్టర్ దగ్గర చూపించి తగు పరీక్షలు, ఇంకా ఏవైనా అవసరమైనటువంటి పరీక్షలు చేయించి అలాగే స్క్రీనింగ్ ఫర్ హెచ్ఐవి, హెచ్బీఎస్ ఏజీ, వీటిని కూడా పరీక్ష చేయించి వాళ్లకు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఉంటే రుయాలోని క్యాన్సర్ హాస్పిటల్‌కు పంపాలని, బీపీ షుగర్ అలాగే ఇంకా ఇతర జబ్బులు ఏవైనా గుర్తిస్తే వాళ్ళని ఇంత దూరం రావాల్సిన పనిలేదు అని, సిహెచ్ ఏరియా హాస్పిటల్ దగ్గరలో హాస్పిటల్ కి పంపించి చికిత్స వెంటనే అందేలా చూస్తారనీ తెలిపారు. క్యాన్సర్ వ్యాధి బయటకు కనిపించని ఒకేసారి బరువు తగ్గడం ఇన్ఫెక్షన్‌కు గురి కావడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయని ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు జరగడంలేదని మన రాష్ట్రంలోని క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్‌లు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే చేస్తూ వారి వివరములను సంబంధంతో యాప్‌లో నమోదు చేసే నివారణ దిశగా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సూళ్లూరుపేట ఆర్‌డిఓ కిరణ్మయి, జిల్లా వైద్య శాఖాధికారి డిఎంహెచ్ఓ డా.శ్రీహరి, అదనపు జిల్లా వైద్య శాఖదికారి డా.శ్రీనివాస్ రెడ్డి, వైద్యురాలు పద్మావతి, గ్రామ సర్పంచ్ హరి, జడ్పీటీసీ, ఎంపీటీసీలు మాస్ మీడియా అధికారి బాబు నెహ్రూరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## రూ.2కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి నామాల్లో ఎంతో విశేషంగా వైజయంతి మాల గోవింద గోవిందా అని పిలుస్తాం. అలాంటి వైజయంతి మాలను ప్రత్యేకంగా తయారు చేయించి స్వామి వారికి గురువారం సమర్పించారు. దత్త తేజస్వి. మొత్తం నాలుగు వైజయంతి హారాలను తయారు చేయించారు. తిరుమలలో ఉత్సవ మూర్తిగా పూజలు అందుకుంటున్న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారి ఉత్సవ మూర్తులకు మూడుహారాలు గురువారం తిరుమలలో సమర్పించారు. నాలుగు హారాల విలువ దాదాపు రూ. 2కోట్ల పైగా ఉంటుందని తేజస్వి తెలిపారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణ అవతారంలో స్వామి వారు అత్యంత ఇష్టంగా వైజయంతి మాలను ధరించారని తెలిపారు. తిరుమలలో ఉత్సవ మూర్తి అయినా మలయప్ప స్వామి వారికి వైజయంతి మాల లేదని టీటీడీ వద్ద నిర్ధారణ తీసుకొని ప్రత్యేకంగా తెప్పించిన నీలం, వజ్రం, వైడూర్యం, పెంపు, స్వచ్ఛమైన బంగారుతో వైజయంతి మాల తయారు చేయించినట్లు తెలిపారు. శ్రీ పద్మావతి అమ్మవారికి రేపు ఉదయం ఈ వైజయంతీ మాలను సమర్పించనున్నారు. టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు చేతుల మీదుగా శ్రీవారికి విరాళం అందించారు తేజస్వి

## శ్రీవారిని దర్శించుకున్న ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో సతీసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపం లో అరవింద్ కేజ్రీవాల్ దంపతులకు వేదపండితులు వేదాశీర్వ చనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆప్ పార్టీ స్థాపించి, సీఎం అయ్యాక మొదటి సారి తిరుమల శ్రీవారిని దర్శించుకు న్నారు. కేజ్రీవాల్ సతీసమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. ఇక ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన కేజ్రీవాల్ బెయిల్ పై బయటవచ్చి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి అతిషిని సీఎంగా చేశారు. ఇక ఆప్ పార్టీ స్థాపించిన అనంతరం భారీ మెజారిటీతో ఢిల్లీలో అధికారాన్ని నెలకొల్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలను పక్కనపెట్టి ఆప్ పార్టీ అధికారంలోకి రావడం మరో విశేషం.



## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర, టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారామ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో సతీసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో కొల్లు రవీంద్రకు వేదపండితులు వేదాశీర్వచనం అందించగా..ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి తిరుప్పావడ సేవలో దర్శించుకోవడం జరిగిందన్నారు. తిరుప్పావడ సేవలో స్వామి వారు అత్యంత శక్తివంతంగా కనిపించారని, రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. తిరుమలలో అన్ని విధాలా సమర్పులు జరుగుతున్నాయని తిరుమలలో జరగరాని అపచారాలు జరిగాయని తెలిపారు.




### విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు ( బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |


## డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజును అభినందించిన పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

రచ్చబండ నిర్వాహకులు ఉండి నియోజక వర్గ ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజు రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక కావటం ఓ గొప్ప విషయమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రఘురామ కృష్ణం రాజు రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన శుభసందర్భంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయనను కలుసుకొని అభినందించారు. నాని మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకోవటానికి రఘురామ కృష్ణం రాజు రచ్చబండ పేరుతో ఎన్నో మీడియా సమావేశాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఎంపీగా గెలిచిన త్రిబుల్‌ఆర్‌ని సైకో జగన్మోహన్ రెడ్డి అతని నియోజక వర్గంలో అడుగుపెట్టనివ్వకుండా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. అక్రమ మార్గంలో రఘురామ



కృష్ణం రాజు పైన కేసులు బనాయించి సిఐడి ద్వారా అరెస్టు చేయించి హత్య చేయడానికి కూడా ప్రయత్నించారని తెలియజేశారు.

వైసిపి ప్రభుత్వం కల్పించిన ఎన్నో అవరోధాలను రఘురామ కృష్ణం రాజు అధిగమించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేగా ఎంపికై ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్గా ఏకగ్రీవంగా విజయం సాధించటంతో వైసిపి శిబిరంలో వణుకు ప్రారంభమైందన్నారు. ఒక వైపు స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ఇద్దరు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఎంపిక కావడం అభినంద నీయం, ఆనందదాయకమని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** విజయవాడ కేంద్ర కార్యాలయంలో పిసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అధ్యక్షతన తిరుపతి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ బాలగురవం బాబు ఆధ్వర్యంలో నూతనంగా నియమింపబడ్డ నియోజకవర్గ సమన్వయ కర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ సమస్యలపై ప్రజా సమస్యలుపై ఏవిధంగా పోరాడాలి.. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలు వెలుగక చీకట్లో బండ్లపల్లె

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలోని బండ్లపల్లి గ్రామంలో వీధిలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ రాత్రి వేళ వీధుల్లో తిరగాలంటే చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు రోడ్లలో సర్పాలు ఏదేచ్ఛగాతిరుగుతున్నాయి అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిమా గ్రామంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుచున్నామన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ కె వి బి పేట పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపా రాలు అరుణ కుమారి అధ్యక్షతన జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమని వాళ్ళందరి పట్ల భక్తి భావంతో మెలగాలని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సెల్ ఫోను దూరంగా ఉండాలని చదువు పట్ల ఆసక్తి కనబరిచాలని భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి భావి భారత పౌరులు తయారు కావాలని కోరారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన బాల బాలికలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్య,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సాంబశివాచారి, వైస్ చైర్మన్ సుజాత గారు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్లు పిల్లలకు బహుమతులు, చాక్లెట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోగల ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జాతీయ, రాష్ట్రస్థాయిలో కబడ్డీ వాలీబాల్ ఆటల పోటీలలో పాల్గొన్నటువంటి నిరంజన్, శివ కేశవ, హేమావతి, సుమతి, లాస్య ప్రియ, నిహారిక, అపర్ణ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ వైస్ చైర్మన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారని పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజేంద్రబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ రాజు రెడ్డి, ఎంఈఓ కేశవ రెడ్డి,ఉపాధ్యాయులు మురళి, ఈశ్వర్, సుధాకర్ సార్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదువుకుంటే జీవితం ఓ కొత్త బంగారులోకం



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటే వారి జీవితం ఓ కొత్త బంగారులోకంలా ఉంటుందని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ తెలిపారు గురువారం చిల్డ్రన్స్ డే సందర్భంగా కొత్తపల్లిమిట్ట ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులకు బకెట్లను, బోధన సామాగ్రిని ఎస్సై సుమన్ అందించారు అలాగే విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ సుమన్ మాట్లాడుతూ నేను ఒకప్పుడు హాస్టల్లో చదువుకున్న విద్యార్థిని హాస్టల్లో ఏ అవసరం వచ్చినా తనకు తెలియజేస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రమేష్ హెడ్ కానిస్టేబుల్ గోవింద్ జయరాం, హాస్టల్ సిబ్బంది జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్తీక దీపోత్సవం



**-ఇసోడియన్ ఫౌండేషన్ పిలుపు**

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** స్థానిక తుడా ఇందిరా మైదానంలో నేడు (శుక్రవారం) కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి 9 గంటల వరకు సామూహిక కార్తీకదీప మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు "ఇసోడియన్" ఫౌండేషన్ సభ్యులు కామెడీ శాస్త్రి, హేమంత్,శివయ్య , సుజన,రవిలు వెల్లడించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వీరు మాట్లాడుతూ..తిరుపతి,చిత్తూరు జిల్లాల నుండి ప్రజలు ఈ వేడుకలలో పాల్గొనడానికి విచ్చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ప్రజలు,శివుని భక్తులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై దీపోత్సవానికి వెలుగులు చేకూర్చాలని కోరారు..హాజరైన వారికంతా దీప ప్రమిదలు,ఇతరత్రా పూజా సామాగ్రిని తామే ఉచితంగా అందిస్తామని.. ప్రవేశ రుసుమంటూ ఏమి లేదని స్పష్టం చేశారు.శివునికి దీపార్చన చేసి పునీతులు కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రవచనాలు,శాస్త్రీయ నృత్యాలు,కోలాటాలు,పాట కచేరి లాంటివి నిర్వహిస్తామన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఆర్థికంగా సహాయం చేయడానికి ఎవరైనా దాతలు ఉంటే 86 39965809,9515896720 నెంబర్లను సంప్రదించాలని కోరారు. దీనికి తోడు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తే..ఇలాంటి మంచి మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తాము చేయడానికి సిద్ధమని తెలిపారు.

# పాస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న చిల్లకూరు శేషమ్మ పాఠశాల లోనీ ఎలిమెంటరీ స్కూల్‌లోని చిన్నారి విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా పండిట్ జోహార్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ప్రజా అభ్యుదయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ప్రజా అభ్యుదయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో సిఎస్ఎం ఎలిమెంటరీ పాఠశాల హెచ్ఎం తురక చెంచు కృష్ణయ్య మరియు ఉపాధ్యాయులు, విజయలక్ష్మి, చిన్నారి విద్యార్థులతో పాటు ప్రజా అభ్యుదయ సేవా సమితి కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో అత్యంత అద్భుతంగా ఆప్యాయంగా ఘనంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చెంచు కృష్ణయ్య మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి విద్యార్థులకు ఎంతో ఇష్టమైన పండిట్ చాచా నెహ్రూ 135వ జయంతి సందర్భంగా ప్రజా అభ్యుదయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ కమిటీ సభ్యులు మరియు మా పాఠశాల ఉపాధ్యాయులతో పాటు చిన్నారి విద్యార్థులతో ఎంతో ప్రేమతో ఆనందనీయంగా బాలల దినోత్సవం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. ఈ యొక్క బాలల దినోత్సవ సందర్భంగా మా ఎలిమెంటరీ స్కూల్ కి విచ్చేసి మా చిన్నరులతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ వాళ్లకి బాల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాస్ తరపున మీరంతా వచ్చి కేక్ కట్ చేయించి అందరికీ స్వీట్స్ కేకు పంచబడటం చాలా ఆనందంగా ఉంది ఈ సందర్భంగా ఈ మహోన్నత వ్యక్తి జయంతిని ఇంత ఆనందంగా జరుపుకుంటున్న అందుకు నిజంగా చాలా ఆనందంగా ఉంది అని ఆయన తెలిపారు. పాస్ సభ్యులైన గుణకాల దామోదర్ మాట్లాడుతూ ఈరోజు ఇది విద్యార్థులే రేపటి పౌరులు అంటూ ఈ చిన్నారి విద్యార్థులే మన దేశానికి వెన్నెముక లాంటివారు. ఇటువంటి అవకాశాన్ని మాకు కల్పించినటువంటి ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం చెంచు కృష్ణయ్య కి మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ప్రజా అభ్యుదయ సేవా సమితి ఉపాధ్యక్షులు చందు సెక్రెటరీ సయ్యద్ భాష, సభ్యులు కనుపూరు రాజా, గుణకాల దామోదర్ , చింతల సీనయ్య, వెంపులూరు సూర్య గౌడ్, దగ్గోలు పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం కోసం సిపిఎం ధర్నా



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా. ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పోరుతో ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా.గూడూరు డివిజన్ లోని ప్రజల సమస్యలను నాయకులు తెలుసుకొని.ఆ సమస్యల పరిష్కారం కోసం గురువారం రోజు గూడూరు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు తగ్గించాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, విద్యుత్ చార్జీల లో వచ్చే ట్రూ ఆఫ్ సర్ చార్జీలు, రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎలాంటి విద్యుత్ ఛార్జీలు పెంచుకోమని అని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట తప్పడం మంచిది కాదని వారు అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఒకటో పట్టణం నుండి – రెండవ పట్టణానికి కలుపుతూ వేస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి గత కొన్ని ఏళ్లుగా నిర్మాణ లోపంతో మధ్యలో ఆగిపోవడం ప్రభుత్వాలు మారడం వంటి కారణాలతో నత్తనడక నడుస్తూ పలు అధికారులు, పాలకులు, నిర్మాణాలు, శంకుస్థాపనలు చేసినా పూర్తిగా నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు రెండవ పట్టణానికి వెళ్లాలంటే అండర్ బ్రిడ్జి కింద నిత్యం ట్రాఫిక్ జామ్ తో గంటలకు కొద్దీ ఆగిపోవడం ప్రయాణికులు పలు అవస్థలు పడుతున్నారని వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ నూతన భవన నిర్మాణానికి పాలకులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని వారు తెలియజేశారు. అనంతరం ఆర్డిఓ ఏ.ఓకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, టి.వెంకటరామిరెడ్డి, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, ముత్యాలయ్య, పామంజ మణి, ఏ.ప్రసాద్, ఏ.చంద్ర మోహన్, బి. చంద్రయ్య, నారాయణ వెంకటయ్య, పుట్టా శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రాస్ వృద్ధాశ్ర మంలో ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పుర స్కరించుకుని వృద్ధులకు అంగన్వాడి ప్రాజెక్టులో సూపర్వైజర్లుగా పనిచేస్తున్న శ్యామిని, ఇందిరా, రాస్ అన్నదానం, పండ్లు, స్వీట్ పంపిణీ చేశారు. వృద్ధులు ఆరోగ్యంగా ఉండటకు కావాల్సిన సూచనలు తెలిపారు. డయాబెటిస్ ఉంటే ఆహారం ఎలా తీసుకోవాలి, తగిన సమయానికి మందులు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం, నడక, చేయాలని తెలిపారు.



## గురుకుల విద్యార్థులకు సైకిల్, క్రీడా పరికరాలు పంపిణీ



**గూడూరురూరల్ మేజర్ న్యూస్:** శ్రీకృష్ణ సేవా సమితి దాతృత్వంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మయూరి శ్యామ్ యాదవ్ మాతృమూర్తి బండి వనమ్మ మూడవ వర్ధంతిని పురస్కరించుకొని మిని గురుకుల లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకొని చదువుకునే విద్యార్థులకు ఒక సైకిలు బహుకరణ అదేవిధంగా బాలల దినోత్సవం పుష్కరించు కొని విద్యార్థులకు ఎస్సే రైటింగ్.ఆటల పోటీలు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి. గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమం మరియు ప్రతినెలా క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదిన కార్యక్రమాన్ని ఏడు మంది విద్యార్థులు చేత కేక్ కటింగ్ నిర్వహించడం. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మీరందరూ భవిష్యత్తులో సమాజంలో తలెత్తుకొని జీవించాలంటే చదువు ఒక్కటే మార్గమని మార్గమని తెలిపారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎలక్ట్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన ప్రణాళిక ను ఏర్పాటు చేసుకుని ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న. మినీ గురుకుల నందు మా మాతృమూర్తి బండి వనమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు సైకిల్ బహుకరణ , వ్యాసరచన పోటీలు , సాంస్కృతిక కార్యక్రమాలు ,ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ప్రతి నెల క్రమ తప్పకుండా జరిగే సామూహిక జన్మదిన వేడుకలను ఏడు మంది వివిద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. పై కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎలక్ట్ వెంకటేశ్వర్ రెడ్డి ఫాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ దశరథ రామిరెడ్డి రొటేరియన్స్ ఎన్వి రత్నం , కిరణ్ చక్రవర్తి , రవికుమార్ , జి జి నాయుడు , రాంప్రసాద్ , బలరామిరెడ్డి, మినీ గురుకులం హెడ్మాస్టర్ మేరీ. తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలును సద్వినియోగం చేసుకోండి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తొట్టంబేడు గ్రంథాలయ అధికారి ఏ హరికృష్ణ కోరారు. 57వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా గురువారం బాలలు దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత దేశానికి నెహ్రూ చేసిన సేవలు గురించి హరిక్రిష్ణ పిల్లలకు వివరించారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు. బిస్కెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలు ఉపయోగించుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయ సభ్యత్వం తీసుకుని ఉత్తమ నేస్తాలైన పుస్తకాలు చదివి విజ్ఞానవంతులు కావాలని హరికృష్ణ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# మారేడు కాలువ బ్రిడ్జిని పునర్ నిర్మించాలి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గోవర్ధనపురం వద్ద ఉన్న మారేడు కాల్వ బ్రిడ్జి పునర్ నిర్మించాలని ప్రజల సౌకర్యార్థం యుద్ధ ప్రాతిపదికపై తాత్కాలిక మరమ్మతులు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బ్రిడ్జి వద్దనే రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గోవర్ధనపురం వద్ద ఉన్న మారేడు కాలువ బ్రిడ్జి మరమ్మతులవడానికి మారేడు కాల్వ పరివాహక ప్రాంతమంతా దురాక్రమణ గురి కావడం వల్ల కొద్దిపాటి వర్షం వచ్చిన బ్రిడ్జి పైకి అతివేగంగా నీరు రావడం వల్ల బ్రిడ్జి చెడిపోయిందని గోవర్ధనపురం గ్రామం మీద కూడా నీరు ప్రవహించే పరిస్థితి వచ్చిందని ఇది ఆ ప్రాంత ప్రజలకు వాహనదారులకు దిన దిన గండంగా మరియు నరకయాతనగా మారి




అసౌకర్యానికి గురవుతున్నారని చిన్ని రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి అధికారులు బ్రిడ్జి పునర్ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు మారేడు కాలువ పరివాహక ప్రాంతాన్ని సర్వే నిర్వహించి ఆక్రమిత భూములను కాలువకు వదిలిపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. నివాస ప్రాంతాల్లో ఉన్న మారేడు కాలువను మరమత్ చేయడానికి ఇరిగేషన్ అధికారులు మరియు అమ్మ భగవాన్ చారిటబుల్ ట్రస్ట్, కల్కి వారి సహకారంతో మరమ్మతులు చేసి ఉద్యానవనంలో ఏర్పాటు చేసి పూల మొక్కలు మరియు చెట్లు నాటే కార్యక్రమం చేయొచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి అధికారులు. రెవెన్యూ అధికారులు మారేడు కాలువ బిర్జి స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజలను సమీకరించి 24 గంటలు రాస్తారోకో కార్యక్రమం చేపడతామని చిన్ని రాజ్ అధికారులను హెచ్చరించారు. అలాగే కాడూరు క్రాస్ వద్ద ఉన్న చీకటి కాలువ. పై బ్రిడ్జి నిర్మించాలని అరుణ నది పై ఉన్న పెద్ద బ్రిడ్జి మరమ్మతులు చేపట్టి నిర్వహణ చేయాలని ఈ సందర్భంగా చిన్ని రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డి సిద్దులయ్య పొన్నేరి బాల గురునాథం సిపిఐ మండల కార్యదర్శి కతారి తరుణ్ కుమార్, ఏ ఐ టి యు సి నాయకులు ముని, చంద్ర, ఏ ఐ వై ఎఫ్. ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు నాగార్జున, మురళి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మామిడి పూత సస్యరక్షణపై రైతుల అవగాహన

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం శివాలయం ఆలయంలో ఉద్యనశాఖ వారిచే మామిడిలో పూత నుండి కోత వరకు సస్యరక్షణ చర్యలపై ఉద్యానశాఖ జిల్లా ఉద్యాన అధికారి డి.మధుసూధనరెడ్డి అన్నారు. కార్వేటి నగరం మండలం పరిసర ప్రాంతాల్లో మామిడి పంట, చెరుకు, కోకో పంట, ఆయిల్ ఫామ్, పంటలపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తేనేమంచు పురుగు నివారణ చర్యలు గురించి, బూడిద తెగులు,పండు ఈగ నివారణ చర్యలు గురించి తెలియజేసారు.పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే దఫాలుగా కోయడంవల్ల నాణ్యమైన కాయలతో దిగుబడి పెరుగుతుందని తెలియజేసారు.ఆయిల్ పామ్ పంట సాగును గంగాధరనెల్లూరు, ఎస్ఆర్ పురం, కార్వేటినగరం, నగరి, నింద్ర, విజయపురం మండలాల్లో ప్రోత్సహిస్తున్నారని తెలియజేసారు. దేశవాళీ మరియు దిగుమతి రకాలకు 20 వేలు నుండి 29 వేలు రాయితీ హెక్టారుకి ఇస్తారని, రైతులు ఏ అవకాశాన్ని విని యోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ పంటలో కోకో పంటను అంతరపంటగా



వేసుకోవచ్చు అని తెలిపారు. ఏపీ ఎంఐపి పి.డి. మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులకు 90 శాతం, పెద్దరైతులకు 70 శాతం రాయితితో ప్రభుత్వం సరఫరచేస్తున్నట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి మామిడి,కొబ్బరి,ఆయిల్ పామ్ రైతులు, ఆయిల్ పామ్ కంపెనీ వారు, కోకో కంపెనీ వారు. చిత్తూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు సింగల్ విండో అధ్యక్షులు లోకనాదరెడ్డి . యువరాజు వివిధ మండలాల నుంచి రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఉద్యానాధికారి లోకేష్ బాలాజీ. వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గుండెలు గుంట పాఠశాలకు రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కలర్ ప్రింటర్ వితరణ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బాలలు దినోత్సవం సందర్భంగా గురువారం సుమారు 18 వేలు విలువ చేసే కలర్ ప్రింటర్ వితరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య అధ్యక్షతన బాలలు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డీస్ వెల్ఫేర్



అసోసియేషన్ అధ్యక్షులు చెంచురెడ్డి మాట్లాడుతూ నెహ్రూని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య బాలలు దినోత్సవం విశిష్టతను వివరించారు. గణిత ఉపాధ్యాయులు మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే కష్టపడి చదవాలన్నారు. పాఠశాలకు ప్రింటర్ ను బహుకరించిన రెడ్డిస్ వెల్ఫేర్ సంఘాన్ని అభినందించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం. నృత్యం తదితర పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెంచు రెడ్డి. ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి. జనరల్ సెక్రటరీ సునీల్ రెడ్డి. కార్యదర్శులు రవి కుమార్ రెడ్డి. కార్తీక్ రెడ్డి. సభ్యులు రఘునాథ రెడ్డి. భాస్కర్ రెడ్డి. సుబ్రహ్మణ్యం రెడ్డి. ప్రభాకర్ రెడ్డి. ఉపాధ్యాయులు మస్తాన్ రావు. భాస్కరయ్య. జయసింహ. చెంచయ్య. శ్రీకర్ రెడ్డి. మునీశ్వర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలిరెడ్డిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**వాకాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమములో భాగంగా రైతులకు వ్యవసాయ సాగు పై అవగాహన కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని వాకాడు వ్యవసాయ శాఖ అధికారిణి దీప తెలిపారు. గురువారం వాకాడు మండలంలోని బాలి రెడ్డి పాలెం, మొలగనూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన శుద్ధి వలన కలుగు ప్రయోజనాలు, సీజన్లో నారు మడి, బీజామృతంతో విత్తన శుద్ధి, ఎరువుల వలన కలుగు ప్రయోజనాలు తోపాటు వివరించారు. పశువులు గొర్రెలు, మేకలు సీజనల్ వ్యాధులు నివారణ, మత్స్యకార,పథకాలు, రాయితీలు గురించి పశుసంవర్ధక శాఖ సిబ్బంది రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ సహాయకులు హర్ష , రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మానవ హక్కుల బాలల హక్కులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** సమాజంలో మానవ హక్కుల బాలల హక్కులని పలమనేరు న్యాయ వాదులు పేర్కొన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా పలమనేరు బాలికోన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయవాది ఎల్. భాస్కర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రకారం పెద్దలకు ఉండే హక్కులన్నీ బాలలకు కూడా రాజ్యాంగ బద్ధంగా వర్తిస్తాయని అలాగే బాలలకు ప్రత్యేకంగా ఐక్యరాజ్యసమితి 1989 లో బాలల హక్కుల ఒ డంబడిగా ద్వారా ప్రపంచంలోని బాలల అందరికీ హక్కులు లందించారని భారత దేశంవాటిని 1992లో ఆమోదించి ఓడంబడిగా మీద సంతకం చేశారనిపేర్కొన్నారు. సదరు ఓడంబడిగా ప్రకారం 18 సంవత్సరాల వయసులోపు వారందరూ బాలలే అన్నారు. బాలలకు జీవించే హక్కురక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు కుల జాతి మత లింగ వివక్ష లేకుండా బాలలందరూ సమాన హక్కు పొందగలుగుతారని పేర్కొన్నారు.ఆర్టికల్25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 36,37, 38, 39,40,41,42, ఆర్టికల్ 25 నుండి 42 వరకు బాలల హక్కులకు రాజ్యాంగంలో పొందుపరచబడిన ఉన్నదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు ఆరిపుల్లా ఖాన్, సయ్యద్ మోహిద్దిన్, హెచ్ఎం లత పాల్గొన్నారు.



# ఘనంగా దంపురి భాస్కర్ పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు గురువారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత ఏర్పాటు భారీ కేకును దంపురి భాస్కర్ యాదవ్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం రుయా ఆస్పత్రి వద్ద దంపురి సేన ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులతో కలసి 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆర్ సి బిజీ కృష్ణ యాదవ్, ఆనంద్ యాదవ్, చరణ్ చౌదరి, కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, బాలయ్య, మురళి, దినేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు కోసం నిరంతరం కృషి చేస్తున్న దంపురి భాస్కర్ యాదవ్ శ్రీవారి ఆశీస్సులతో మరిన్ని పుట్టినరోజు జరుపుకొని ఉన్నత పదవులు అలంకరించాలని శ్రీవారిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరాటే చంద్ర, నగర పరిధిలోని అన్ని డివిజన్ల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జడ్పీహెచ్ హైస్కూల్లో ఆటల పోటీలు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని జడ్పీ హెచ్ హైస్కూల్ నందు నవంబర్ 14 సందర్భంగా వాలీ బాల్ కబడ్డీ ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ టీషర్ట్స్ మరియు పాఠశాలకు కప్పు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో గున్నయ్య హాజరు కావడం జరిగింది .ఆయన మాట్లాడుతూ విద్య తో పాటు విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేయడం జరిగింది. తర్వాత ప్రజా ప్రగతి ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ఉన్నటువంట ఆట పోటీల నైపుణ్యాలను పెంపొందించాలని మానసికంగా శారీరక ఆరోగ్య అభివృద్ధికి ఆట పోటీలు అవసరమని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించాలని ఉద్దేశంతో ప్రజా ప్రగతి ట్రస్ట్ పనిచేస్తున్నది అన్ని తెలియజేయడం జరిగింది. తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజా ప్రగతి ట్రస్ట్ వారు పిల్లలకు మండల స్థాయిలో ఆటలు పోటీలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్ని తెలియజేయడం జరిగింది. తర్వాత ప్రజా ప్రగతి ట్రస్ట్ నుండి ఎం దేవేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల ను ఉద్దేశించి సురక్షిత గ్రామజ్యోతి సంబంధించి, హెల్ప్ లైన్స్ గురించి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఐఎల్పి కోఆర్డినేటర్ చెంచురామిరెడ్డి, జి ఓంకార్ మునిరాజా పాఠశాల ఉపాధ్యాయులు పీఈటి మాస్టర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ఎన్సీడీ సిడి సర్వే ప్రారంభం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలోని కేనమాకులపల్లి పంచాయతీ బడుగుమాకులపల్లి గ్రామములో ఎన్సీడీ సిడి సర్వే శాంతీపురం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు విశ్వనాథం, ఉదయ్ కుమార్ విజయరామరెడ్డి, నాగరాజు, జయరామారెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, ఆనంద కుమార్, శ్రీనివాసులు కేదార్నాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైధ్యాధికారి,డాక్టరు బి.ప్రసాద్ ఆద్వర్యములో ప్రారంబించడం జరిగినది. ప్రభుత్వము ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి ప్రతిష్టాకంగా తీసుకొని ఈ సర్వేని ప్రారంబించడం జరిగినది. ప్రజలు అందరూ ఆరోగ్య శాఖ సిబ్బందికి పూర్తీ గా సహకరించి ప్రతి కుటుంబ సభ్యులందరూ అందుబాటులో ఉండి సహకరించాలని కోరడము జరిగినది.



# తొట్టంబేడు మండలం అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండల ప్రజా పరిషత్ గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలుపై ఈ నెల 16 వతేదీ శనివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంపీపీ. జడ్పీటీసీ. సర్పంచ్ లు. ఎంపీటీసీలు. కో-ఆప్షన్ సభ్యులు. మండల స్థాయి అధికారులు. పంచాయతీ కార్యదర్శులు. వీవో లీడర్లు. డిజిటల్ అసిస్టెంట్లు తప్పకుండా హాజరు కావాలని పేర్కొన్నారు. సమావేశంకు హాజరు కాని సిబ్బందిపై శాఖాపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మాజీ మంత్రిపై కేసు నమోదు చేయాలని సిఐకి వినతి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఉపముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలని సిఐ హనుమంతప్పకు జనసేన పార్టీ నియో జకవర్గ బాధ్యులు యుగంధర్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని బాలికల గురుకుల పాఠశాలలో గురువారం




బాలల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కె.ఆర్ జయశంకర్, శ్రీపురం సీతారా మయ్య ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో చదువుకుంటున్న 500 మంది విద్యార్థినీ విద్యార్థుల కు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మెడల్స్ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరంపిల్లలకు బిస్కెట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు ప్రశాంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మహా దీపోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

### టీటీడీ జేఈఓ వి.వీరబ్రహ్మం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో నవంబరు 18వ తేదీ రాత్రి నిర్వహించనున్న కార్తీక మహాదీపోత్సవానికి టిటిడి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని జేఈవో ఛాంబర్ లో సంబంధిత ఉన్నతాధికారులతో గురువారం ఆయన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జేఈవో మాట్లాడుతూ, హెచ్ డీపీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మహా దీపోత్సవానికి భక్తులు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ద్వారా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాలేని భక్తులు ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించాలని సూచించారు. ఇందులో భాగంగా మహిళలు కూర్చుని దీపాలు వెలిగించేలా దీపపు దిమ్మెలు, నేతి వత్తులు ఏర్పాటు చేస్తున్నారు.

మైదానం మొత్తం తివాచీలు, ఒక్కో దీపపు దిమ్మె వద్ద తులసి మొక్కను ఉంచనున్నారు. కార్యక్రమం అనంతరం మహిళలకు ఈ మొక్కలను అందిస్తారు.వేదికను శోభాయమానంగా పుష్పాలతో, విద్యుత్ దీపాలు, వేదిక ఇరువైపులా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సెట్టింగ్ లు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న శ్రీ మహాలక్ష్మీపూజకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. టిటిడి పరిపాలనా భవనం ప్రధాన ద్వారాల నుంచి ఆవరణం మొత్తం అరటి చెట్లు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించనున్నారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మైదానంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తారు. ఉన్నతాధికారుల సమన్వయ కమిటీ సమావేశంలో హెచ్‌డిపిపి సెక్రటరీ రఘునాథ్, ప్రొగ్రాం ఆఫీసర్ రాజగోపాల్, అడిషనల్ సెక్రటరీ ,రాంగోపాల్, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం హోలీ క్రాస్ హైస్కూల్ ఫాధర్ ఆధ్వర్యంలో నవ భారత, తొలి ప్రధాని, భారత రత్న శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ గురువారం హోలీ క్రాస్ విద్యార్థిని విద్యార్థులు పలు వేష ధారణల్లో పిట్టణ పురవీధుల్లో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో విధ్యార్డుల నైపుణ్యంతో ధరించిన వేషదారణలకు జడ్జిలను నియమించి గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హోలీ క్రాస్ ప్రిన్సి పాల్ షీలా వైలెట్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి విద్యార్థులే రేపటి బావి పౌరులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని ఉప విద్యాశాఖ అధికారి కే బాలాజీ అన్నారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బైరాగి పట్టెడ లోని డాక్టర్ డి రామానాయుడు మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎం భానుమతి అధ్యక్షతన ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే బాలాజీ, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ తిరుపతి అధ్యక్షులు, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ తహ సున్నీసా బేగం, మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కదిరి రవి పాల్గొని మాట్లాడారు. బాలాజీ మాట్లాడుతూ నేటి చిన్నపిల్లలు రేపటి భావి భారత పౌరులని, చిన్నపిల్లలే రేపటి దేశ సంపదని, చిన్నారులు బాగా ఇష్టపడి చదవాలని, క్రీడల్లో కూడా బాగా రాణించాలని ఆకాంక్షించారు. తహ సున్నిసా బేగం మాట్లాడుతూ చిన్న పిల్లల్లో కల్మషం కల్లాకపటం ఉండదని, హాయిగా అందరూ కలిసిమెలిసి చదువుకుంటూ ఆడుకుంటూ ఆనందంగా ఉండాలని కోరారు. చదువులో బాగా ఇష్టపడి చదివి మంచిగా రాణించాలన్నారు. చిన్నప్పటినుంచి క్రమశిక్షణ అలవర్చుకొని, మంచి




విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని తెలియజేశారు. కదిరి రవి మాట్లాడుతూ క్రమశిక్షణ లేని చదువు వ్యర్థమని, సమాజంలో విలువలు పతనం అవుతున్నాయని, విద్యార్థుల చిన్నప్పట్నుంచి బాగా చదివి చదువులో రాణించాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి రామానాయుడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్ నిర్మలాకుమారి, బండి యామిని, బత్తెమ్మ, ఎంజీఎం హై స్కూల్ ఉపాధ్యాయులు బండి మధుసూదన్ రెడ్డి, ఏ మురుగన్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వాలంటీర్ సుప్రజ పాల్గొన్నారు.



## 108 ఉద్యోగులు సమ్మె నోటీసులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** 108 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు 108 సిబ్బంది సమ్మె నోటీసులు అందజేశారు. 108 ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉద్యోగుల సమస్యలు తీర్చాలని అరబిందో నిర్వహణ సంస్థకు సమ్మె నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. 108 ఉద్యోగులు ఎ.నవీన్ కుమార్, ఎ.సలీం బాషా మాట్లాడుతూ 108 ను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని కోరారు. వేతన స్లాబ్స్ ను అప్డేట్ చేసి వేతనాలు పెంచాలన్నారు. గత 4 సంవత్సరాలుగా అరబిందో సంస్థ వేతన స్లాబ్స్ ను అప్డేట్ చేయలేదని అన్నారు. అలాగే ఇంక్రిమెంట్ లు, ఎరియర్స్, ఈఎల్ అమౌంట్ ను ఇవ్వలేదని వాటిని వెంటనే ఇవ్వాలని అన్నారు. 12 గంటల పని దినాలను రద్దు చేసి 8 గంటల పని విధానం అమలు చేయాలని కోరారు. అంతర జిల్లా ట్రాన్ఫర్లు, చనిపోయిన ఉద్యోగులకు రూ. 20 లక్షల భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే విధంగా ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించక పోతే పెద్ద ఎత్తున సమ్మె చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భారతదేశ ప్రప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా ఆటలు, సాంస్కృతిక, వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. బొమ్మయ్యగారిపల్లి గ్రామపంచాయతీ, నగిరి హరిజన వాడలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థుల కె.రెడ్డి ప్రసన్న, కె.హరిత, కె.జగదీష్, సిద్ధార్థ, జ్యోతిదాస్‌లు విద్యార్థులకు ఇచ్చిన నోటు పుస్తకాలను, విద్యా సామాగ్రిని మండల విద్యాశాఖ అధికారులు ఇందిరా శ్రీనివాసులు, హెచ్ఎం యల్లప్ప, మదన మోహన్ చేతుల మీదుగా అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బైరాగి పట్టెడలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ ఆవరణలోని భవిత సెంటర్లో బాలల దినోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే.బాలాజీ, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షులు తహ సున్నీస బేగం, రషిత కంటి వైద్యశాల అధినేత, ఇంపాక్ట్ మెంబర్ గాంధీ, శివ కుమారి హాజరయ్యారు. జవహర్లాల్ నెహ్రూకి పిల్లలపై అపారమైన ప్రేమ ఉందని, నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నమని తెలియజేశారు. భవిత సెంటర్ విద్యార్థులు తెలివైన వారిని ఉపాధ్యాయుల వారు చక్కగా తీర్చిదిద్దుతున్నారని తెలియజేశారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ తిరుపతి అధ్యక్షులు తహతున్నీస బేగం మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా రెండు రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆటల పోటీలో పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీలలో విజేతలకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ బహుమతులను అందించిన దాత రష్మిక ఐ ఆప్టికల్స్ అధినేత గాంధీ 60 మంది పిల్లలకు డ్రాయింగ్ బుక్స్ కలర్ పెన్సిల్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కదిరి రవి, ఉపాధ్యాయులు బండి మధుసూదన్ రెడ్డి, భవిత సెంటర్ ఉపాధ్యాయులు భవాని, జ్ఞానమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఏర్పాటుకై ఒప్పందం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ను ప్రారంభించేందుకు పరస్పర అవగాహన ఒప్పందం చేసుకున్నారు. భారతీయ కళా సంస్కృతిని, వైశిష్ట్యాన్ని ప్రత్యేకించి సాహిత్యం, సంగీతం, నాటకం, శిల్పకళా, ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం, ఎంబ్రాయిడింగ్ తదితర విషయాలపై ప్రశిక్షణ ఇచ్చేందుకు విశ్వవిద్యాలయంలో త్వరలో ఐ.జి.ఎన్.సి.ఎ ద్వారా రీజనల్ సెంటర్ ప్రారంభిస్తామని విసి ప్రొఫెసర్ కృష్ణమూర్తి తెలిపారు. ఐ.జి.ఎన్.సి.ఎ డైరెక్టర్ (అడ్మిన్) డా.ప్రియాంక మిశ్రా విచ్చేసి, విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్జే రమాశ్రీ తో కలిసి చర్చించి త్వరలోనే ఐ.జి.ఎన్.సి.ఎ ద్వారా రీజినల్ సెంటర్ ను చేయాలనుకుంటున్నామని తెలియజేశారు.విసి ప్రొ.కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిని, సంస్కృత భాషను అభివృద్ధికి ప్రసార ప్రచారంలో ఈ కేంద్రం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రీజనల్ సెంటర్ ఏర్పాటు పరస్పర అవగాహన ఒప్పందం చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం న్యాయసలహా నిపుణులు అజయ్ విశ్వవిద్యాలయం ఐ.క్యూ.ఎస్ డైరెక్టర్ ప్రొ.సతీష్ కె.ఎస్ పాల్గొన్నారు. హైదరాబాదులో జానపదం సాహిత్యం పై కార్యక్రమం ఈనెల 21 22వ తేదీలలో హైదరాబాద్ నగరంలో జానపద నృత్యం సాహిత్యం పై లోకమందన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వీసి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారతీయ సంస్కృతిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, జానపద సాహిత్యాన్ని, జానపదనృత్యాన్ని, భారతీయతను, కల్చరల్ ఇంటిగ్రేషన్ విస్తరింపజేయనున్నారని తెలియజేశారు.



## వైరల్ ఫీవర్ తో చికిత్స పొందుతున్న బిసి గురుకుల పాఠశాల విద్యార్థులను పరామర్శించిన జిల్లా కలెక్టర్

**సత్యవేడు / బ్యూరో, మేజర్ న్యూస్ :** సత్యవేడు నందు జ్యోతిరావు పూలే వెనుక బడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు వైరల్ ఫీవర్ బారిన పడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు చికిత్స పొందుతున్న వీరిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువాంం సత్యవేడు జ్యోతిరావు పూలే వెనుక బడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వైరల్ ఫీవర్ బారిన పడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్న వార్డును సందర్శించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారలను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 56 మంది బిసి గురుకుల పాఠశాల విద్యార్థులకు చికిత్స అందించడం జరుగుతోందని, అందులో ఒక విద్యార్థిని రుయా హాస్పిటల్ కు రెఫర్ చేయడం జరిగిందని, అందరు విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకునే విధంగా అన్నిరకాల చర్యలు జిల్లా యంత్రాంగం చేపడుతోందని తెలిపారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైరల్ ఫీవర్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో చదువుతున్న పిల్లలను తమ కన్న బిడ్డల్లాగా చూసుకోవాలని, వారికి వసతుల విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని తెలిపారు. గురుకుల పాఠశాలలో పరిసరాలను, మరుగు దొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, అలాగే స్వచ్ఛమైన త్రాగునీరు, అందించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, డిఎంహెచ్ఓ శ్రీహరి, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెం మత్తేరిమిట్ట గ్రామంలో క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే

### - కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఎస్ వేంకటేశ్వర



వరదయ్యపాలెం /బ్యూరో మేజర్ న్యూస్: క్యాన్సర్ నివారణ చర్యలో భాగంగా ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్పీలు క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే నిర్వహించి అనుమానత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి సరైన చికిత్స, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక వరదయ్యపాలెం మత్తేరిమిట్ట గ్రామం నందు ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే కార్యక్రమంలో డిఎంహెచ్ఓ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గురువారం రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే జరుగుతోందని, ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని, ముందు జాగ్రత్త చర్యలు పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి నివారించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా రొమ్ము, నోటి, సర్వైకల్ క్యాన్సర్ లను ముందుగా స్క్రీనింగ్ చేసి అరికట్టవచ్చని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధి, నివారణ మార్గాల పై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వైద్య సిబ్బంది అందరూ ఈ రోజు నుంచి ఇంటింటికి వెళ్లి పై తెలిపిన మూడు రకాల క్యాన్సర్లకు సంబంధించి స్క్రీనింగ్ తో పాటు బి.పి మరియు డయాబెటిక్ పేషంట్లను కూడా స్క్రీనింగ్ చేయాడం జరుగుతుంది అని చెప్పారు.18 సంవత్సరాలు పై బడిన ప్రతి మగ మరియు ఆడవారికి ఓరల్ క్యాన్సర్ , 18 పైబడిన ఆడవారికి బ్రెస్ట్ క్యాన్సర్ , 30 పైబడిన ఆడవారికి సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు కల వారిని ముందుగానే గుర్తించి వాళ్ళని మెడికల్ ఆఫీసర్ దగ్గరికి అలాగే ఎఫ్ డి పీ కి వచ్చినప్పుడు డాక్టర్ దగ్గర చూపించి తగు పరీక్షలు, ఇంకా ఏవైనా అవసరమైనటువంటి పరీక్షలు చేయించి అలాగే స్క్రీనింగ్ ఫర్ హెచ్ఐవి, హెచ్బీఎస్ ఏజీ, వీటిని కూడా పరీక్ష చేయించి వాళ్లకు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఉంటే రుయాలోని క్యాన్సర్ హాస్పిటల్ కు పంపాలని, బీపీ షుగర్ అలాగే ఇంకా ఇతర జబ్బులు ఏవైనా గుర్తిస్తే వాళ్ళని ఇంత దూరం రావాల్సిన పనిలేదు అని, సిహెచ్ ఏరియా హాస్పిటల్ దగ్గరలో హాస్పిటల్ కి పంపించి చికిత్స వెంటనే అందేలా చూస్తారనీ తెలిపారు. క్యాన్సర్ వ్యాధి బయటకు కనిపించని ఒకేసారి బరువు తగ్గడం ఇన్ఫెక్షన్ కు గురి కావడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయని ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు జరగడంలేదని మన రాష్ట్రంలోని క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్ లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాన్సర్ నివారణ చర్యలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, MLHP ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్స అందించాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి నివారణ దిశగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే చేస్తూ వారి వివరములను సంబంధంతో యాప్ లో నమోదు చేసే నివారణ దిశగా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయి , జిల్లా వైద్య శాఖాధికారి డి.ఎం.హెచ్. ఓ డా.శ్రీహరి గారు, అదనపు జిల్లా వైద్య శాఖదికారి డా. శ్రీనివాస్ రెడ్డి, వైద్యురాలు పద్మావతి, గ్రామ సర్పంచ్ హరి గారు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు మాస్ మీడియా అధికారి బాబు నెహ్రూరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడమే లక్ష్యంతో పనిచేయండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతి ఉన్నత స్థానం సాధించడమే లక్ష్యంతో అందరూ పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల పై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో గురువారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్



పోటీల్లో తిరుపతి నగరం దేశంలోనే ఉన్నతమైన స్థానాల్లో నిలిచిందని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే పోటీల్లో కూడా ఉత్తమ స్థానం సాధించేలా అందరు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా వాటర్ ప్లస్ పోటీలలో, చెత్త రహిత నగరాల్లో ఇచ్చే సెవెన్ స్టార్ రేటింగ్ లోను ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. నగరంలో వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, నగరంలో ఎక్కడ చెత్త కుప్పలు లేకుండా చూడాలన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు అన్ని వినియోగం లో ఉండాలని అన్నారు. నగరంలోని అన్ని డివైడర్ల మధ్యలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని అన్నారు. అన్ని కూడల్లను సుందరీకరించాలని అన్నారు. అలాగే నగరంలోని డివైడర్లు, గోడలకు పెయింటింగ్స్ చేయించాలని అన్నారు. రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని ఉత్తమ ర్యాంకు సాధించేలా కృషి చేయాలని అన్నారు .ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు, టౌన్ ప్లానింగ్, మెప్మా అధికారులు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పర్యటించి భవిష్యత్తు కార్యచరణపై తుది నిర్ణయం ప్రకటిస్తా..

### - ఎంఎస్ పి నేత దేవరాజ్

**కుప్పం,మేజర్ న్యూస్:** వ్యక్తిగత కారణాలు, తన కుటుంబ సభ్యులు, తన అనారోగ్య సమస్యల వల్ల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పార్టీలో పూర్తిస్థాయిలో చురుగ్గా పనిచేయలేనని ఎంఎస్పి నేత దేవరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 4 మండలాల్లో పర్యటించి భవిష్యత్తు కార్యచరణ పై తుది నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు. తను ఈ రోజు



ఈ స్థాయిలో ఉన్నాడంటే కారణం మందకృష్ణ మాదిగ వలనేనని అతనికి పాదాభివందనాలు అన్నారు.ఇన్నేళ్ల 16 సంవత్సరాల తన ఉద్యమ ప్రయాణంలో తనకు చేదోడు వాదోడుగా ఉండి సహాయ సహకారాలు అందించిన జాతి రక్త బంధువులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు మరి ముఖ్యంగా తన ఎదుగుదలకు కారణమైన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కచ్చితంగా తను ఏ పరిస్థితుల్లో ఉన్నా తనను నమ్మిన అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.